



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 294 | ది. 3-2-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 294 | Date : 3-2-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## కేసీఆర్ హుందాగా తప్పుకుంటే గౌరవం నిలబడేది : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావినారాయణరెడ్డి నేషనల్ అవార్డు ప్రదానం చేసిన రేవంత్ రెడ్డి
- రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం వెల్లడి





**హైదరాబాద్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై రావి నారాయణరెడ్డి పోరాడారని, నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని, 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లో రావి నారాయణ రెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపిన వారే గొప్ప నాయకులు అవుతారని చెప్పారు. రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.



**నాయకులు అర్థం చేసుకోవాలి :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకే వచ్చాయని, బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని దుయ్యబట్టారు. మీరు జాతిపిత ఎలా అవుతారు ఉద్యమకారులు ఎలా అవుతారు. అని నిలదీశారు. ప్రజలు తిరస్కరించినపుడు నాయకులు అర్థం చేసుకోవాలని, బీఆర్ఎస్ నేతలు ప్రజల తిరస్కారానికి గురయ్యారని హితువు పలికారు. ప్రజలే తప్పు చేశారని చెబితే ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గుర్తించి ప్రజాక్షేత్రం నుంచి తప్పుకుంటే గౌరవం నిలబడుతుందని, నేరాలు చేస్తాం. ప్రశ్నించవద్దని మీరెలా అంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసి వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. అక్రమమార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. నేరాలను విచారించవద్దని ఎక్కడా లేదని, గతంలో శిబూసోరెన్ విచారణ ఎదుర్కోలేదా లాలూ, జయలలిత, యడియూరప్ప విచారణ ఎదుర్కోలేదా ప్రశ్నించారు.

**ఇది ఉద్యమకారుడి లక్షణం కాదు..** ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారని, ఆనాడు గాంధీజీ పదవులు త్యాగం చేసి దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళు ఏం చేశారని, తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా ప్రశ్నించారు. "తలుపులు బద్దలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా, అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. పోలీసులు తలుపులు బద్దలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా అని అడిగారు. నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారని, రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేల కోట్లు సంపాదించిన మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలని హితువు పలికారు.

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

# వైసీపీపై చంద్రబాబు ఫైర్

- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్

**అమరావతి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని,సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.



## రసాయనాలతో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది

- సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విష ప్రచారం
- జంతు కొవ్వు లేదు అని ఆ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు
- లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదు
- రూ.400కి కిలో నువ్వుల నూనె దొరకదు... అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు?
- ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది
- వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలే దాడులకు కారణం
- జనసేన పార్టీ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యం
- మార్చి 14 ఆవిర్భావ దినోత్సవం... జెన్ జి డే
- జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**మంగళగిరి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** 'వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు' అని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదనీ, లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ఆగాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. సోమవారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు, విభాగాల ఛైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారం చేశారు. నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్ది కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె దొరకదు. అలాంటిది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతా చేసి ఇప్పుడు బొంకు మాటలు మాట్లాడుతున్నారు. తమకేమీ తెలియదన్నట్లు అబద్ధాలు, బుకాయింపులతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ చేసిన అపరాధాలను ప్రజల్లోకి మనం బలంగా తీసుకెళ్లాలి.

**అదుపు తప్పిన మాటలే దాడులు చేసేలా చేస్తున్నాయి..** వైసీపీ నాయకులంటే నాకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదు. వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య. ఇళ్లల్లోకి వస్తాం... దాడులు చేస్తాం... నరికేస్తాం అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడతారు. వాళ్ల భాష సరిగా లేని కారణంగానే ఈ రోజు దాడులు జరుగుతున్నాయి. దాడులను, హింసను ఏ రాజకీయ పార్టీ సమర్థించదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని పదేపదే చెబుతున్నారు. అలా జరిగితే సమాజానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదనీ హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే ఆ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. అయినా వాళ్ల ప్రవర్తనలో మార్పు రాలేదు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. మరో 15 ఏళ్లు కూటమి అధికారానికి ఢోకా లేదు. ప్రజలు చాలా తెలివైనోళ్లు. వాళ్లు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు.

**జనసేన ఒక కులానికి, కుటుంబానికి చెందిన పార్టీ కాదు..** జనసేన పార్టీ ఒక కులానికో, కుటుంబానికో చెందిన పార్టీ కాదు. ఒక కులం మీద ఆధారపడి పుట్టిన పార్టీలు ఎక్కువ కాలం నిలబడవు. అందుకు ఉత్తరప్రదేశ్ ఒక ఉదాహరణ. అక్కడ కులం మీద పుట్టిన పార్టీలు కనుమరుగయ్యే స్థితికి వచ్చాయి. కులాలకు అతీతంగా పార్టీ బలోపేతంపై అంతా దృష్టి సారించాలి. ఎన్నికల సమయంలో ఎలా అయితే ప్రజల్ని కలిసి అందుబాటులో ఉన్నామో ఇప్పుడూ అలానే ఉండాలి. వీర మహిళలు, జనసైనికుల త్యాగాలతో జనసేన నిలదొక్కుకుంది. వారి త్యాగాలను విస్మరించకూడదు. పార్టీ నాయకత్వంలో వారికి ప్రాధాన్యమివ్వాలి. నియోజవర్గాల్లో పార్టీ పదవులకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించాము. పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురం నియోజకవర్గంలో ఆ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. అన్ని నియోజకవర్గాల్లో ఇదే విధానం అమలవుతుంది. మనకున్న 26 జిల్లాలను జోన్లుగా విభజించుకొని మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టాలి. ఈ మెంబర్షిప్ డ్రైవ్ లో ప్రతీ నాయకుడు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలి. పార్టీ ఆవిర్భావ దినం మార్చి 14న జెన్ జి డే ఏర్పాట్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

**సోషల్ మీడియా గెలుపు ఓటముల్ని ప్రభావితం చేసే ఆయుధం కాదు..** సోషల్ మీడియా నిజంగా గెలుపు ఓటములను నిర్ణయించే ఆయుధం అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలిచేవాడు కాదు. ఆయన మీద వచ్చిన ట్రోలింగ్స్ ప్రపంచంలో ఎవరి మీదా రాలేదు. సోషల్ మీడియా

- 8లో


In the Court of the Hon'ble XVI Addl. District & Sessions Judge At Nandigama

CMA No. 4/2024

Between :

Bode Venkata Nagabhushana Rao -----Petitioner

And

1. Yepuri Subba Rao (Died)
2. Yepuri Mohan Rao
3. Yepuri Durga
4. Yepuri Rajesh
5. Yepuri Lalitha

-----Respondents

2, 3, 4 And 5 Respondents are R/o. 1 వ వార్డు, కంచికచర్ల, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా.

To.,

**రెస్పాండెంట్ నెంబర్ 3 :** ఏపూరి దుర్గ, భర్త : ఏపూరి సుబ్బారావు, 1వ వార్డు, కంచికచర్ల, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా.

**రెస్పాండెంట్ నెంబర్ 4 :** ఏపూరి రాజేష్ తండ్రి : ఏపూరి సుబ్బారావు, 1వ వార్డు, కంచికచర్ల కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా.

**రెస్పాండెంట్ నెంబర్ 5 :** ఏపూరి లలిత, తండ్రి : ఏపూరి సుబ్బారావు, 1వ వార్డు, కంచికచర్ల, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ దావాలో పిటిషనర్ రెస్పాండెంట్ నెంబర్ 1 మరణించిన కారణంగా ఆయన వారసులు అయిన రెస్పాండెంట్ 3,4 మరియు 5వ రెస్పాండెంట్ ఇంప్లీడ్ చేయుట నిమిత్తం వాయిదా 5-2-2026 వ తేదీన అయి ఉన్నది. కావున ఆ రోజున మీరు గాని, మీ తరపున ప్లీడర్ గారు గాని ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట. హాజరు కావలసివున్నది. లేని పక్షంలో మీ పరోక్షంగా తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

(By Order of XVI ADJ/ Nandigama)

**P. NARENDRA RAO**
ADVOCATE
AP/2496/2002
Nandigama..
2-2-2026.


## చట్టాన్ని గౌరవించాలి - సంయమనం పాటించాలి

- టీడీపీ శ్రేణులకు టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. నిన్న జరిగిన సంఘటనపై పార్టీ జాతీయ అధ్యక్షులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చట్టాలను కాలరాస్తూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచక పాలన సాగించారని ఆయన గుర్తు చేశారు. అయితే అలాంటి పాలనను వ్యతిరేకించాం. కానీ ఇప్పుడు మనమే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన మార్గం కాదని ఆయన స్పష్టంగా చెప్పారు. సోషల్ మీడియాలో జరుగుతున్న పోలికలు, ప్రేరణలకు లోనై స్పందించాల్సిన అవసరం లేదని సూచించారు. తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన నిబద్ధత, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని గౌరవించే వారిగా సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని, అదే మన పార్టీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్ అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ కూడా వికసిత్ భారత్ లక్ష్యాలకు, స్వరాంధ్ర 2047 దిశగా రూపొందించబడిందని తెలిపారు.


**CHANGE OF SURNAME**

I, **MANNE KUMAR (Old Surname), S/o. Manni Subramanyam**, R/o. # 43-106/1-45, Tammina Durga Rao Road, Ajithsingh Nagar, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **MANNI KUMAR (New Surname), S/o. Manni Subramanyam.** Hereafter my name is known as **MANNI KUMAR (New Surname), S/o. Manni Subramanyam.**

**CHANGE OF SURNAME**

I, **MANNE NAGALALITHA (Old Surname), W/o. Manni Yoganandam**, R/o. # 43-106/1-45, Tammina Durga Rao Road, Ajithsingh Nagar, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **MANNI NAGALALITHA (New Surname), W/o. Manni Yoganandam.** Hereafter my name is known as **MANNI NAGALALITHA (New Surname), W/o. Manni Yoganandam.**

**CHANGE OF SURNAME**

I, **MANNE VASUMATHI (Old Surname), W/o. Manni Kumar**, R/o. # 43-106/1-45, Tammina Durga Rao Road, Ajithsingh Nagar, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **MANNI VASUMATHI (New Surname), W/o. Manni Kumar.** Hereafter my name is known as **MANNI VASUMATHI (New Surname), W/o. Manni Kumar.**

**CHANGE OF SURNAME**

I, **MANNE YOGANANDAM (Old Surname), S/o. Manni Kumar**, R/o. # 43-106/1-45, Tammina Durga Rao Road, Ajithsingh Nagar, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **MANNI YOGANANDAM (New Surname), S/o. Manni Kumar.** Hereafter my name is known as **MANNI YOGANANDAM (New Surname), S/o. Manni Kumar.**


## రాష్ట్రంలో నియంతృత్వ పాలన

- వైసిపి నేతల ఇళ్లపై దాడులే నిదర్శనం
- చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ తప్పదు
- సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరిక



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి పార్టీ నేతలతో కలిసి వెళ్లిన వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జోగి రమేష్ ఇంటిపై టీడీపీ గుండాలు పెట్రోల్ బాంబులతో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి ఘటన గురించి వివరాలు ఆరా తీసిన సజ్జల రామకృష్ణారెడ్డి, జోగి రమేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆ తర్వాత అక్కడే మీడియాతో మాట్లాడారు.మాజీ మంత్రులపై టీడీపీ విచ్చలవిడి దాడులు మౌన ప్రేక్షకుల్లా మిగిలిపోతున్న పోలీసులు పరామర్శకు వెళ్తే తిరిగి మా నేతలపైనే కేసులు టీడీపీగా రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.బందిపోట్ల తరహాలో మా నేతల ఇళ్లపై దాడులు పక్కా వ్యూహంతోనే దారుణాలు, అరాచకాలు పోలీసులు దగ్గరుండి దాడులు చేయిస్తారా ? ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా అనుమతించలేదు తిరిగి జోగి రమేశ్ పై ఎదురు కేసులు పెడుతున్నారని అన్నారు.

## గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన నందమూరు కుర్రోడు



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు గ్రామానికి చెందిన కుర్రోడు గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించాడు. గ్రామంలో నివాసం ఉంటున్న వరసా సుబ్రహ్మణ్యేశ్వర రావు గ్రూప్ 2 లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా అర్హత సాధించారు. తల్లిదండ్రుల కష్టం దీవెనలు నిర్విరామ కృషితో తన స్వశక్తితో సాధించిన ఘన విజయం అని తెలిపారు. కృషి వుంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనే చరిత్ర చెప్పినట్లుగా మధ్య తరగతి కుటుంబంలో తల్లిదండ్రులు రెక్కల కష్టంతో ఉపాధ్యాయులు సూచనలతో ,గ్రూప్ టు లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా విజయం సాధించి తన తల్లిదండ్రుల కృషిని, సలహాలు సూచనల గొప్ప గుర్తింపు తెచ్చావని తెలిపారు.

## ప్రతిభా పాటవ పోటీలో విశ్వభారతి విద్యార్థి కి ప్రథమ స్థానం



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్టార్ కాలేజీ మచిలీపట్నం వారు 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీలలో స్థానిక విశ్వభారతి హై స్కూల్ కు చెందిన రౌతుల జ్యోతిక ప్రథమ స్థానం సాధించింది. 10 వేలు నగదు బహుమతి,ప్రశంస పత్రం ,మెమెంటోను పోలీస్ కళ్యాణ మంటపం మచిలీపట్నం నందు జరిగిన కార్యక్రమములో జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అందించారు. ఈ విషయాన్నీ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.గౌరీ ప్రసాద్ తెలిపారు.జ్యోతిక ను స్టార్ కాలేజీ డైరెక్టర్ పి.శ్రీరామ్ బి అయ్యప్ప స్వామి ఉపాధ్యాయులు తల్లి తండ్రులు అభినందనలు తెలియచేశారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి 14 బస్తాలు ధాన్యం అందచేసిన వక్కలగడ్డ బ్రదర్స్




**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి రంగయ్య అప్పారావుపేట గ్రామ రైతులు ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు వక్కలగడ్డ నారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు బాగా పండాయని కోదండ రామస్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తన సోదరుడు వక్కలగడ్డ వీరయ్య, సోదరి కాటూరి రాజి తో కలిసి 14 బస్తాలు రంగయ్యప్పారావుపేట, కోదండ రామస్వామి దేవాలయానికి ధాన్యం అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ వక్కలగడ్డ నారాయణ,వక్కలగడ్డ వీరయ్య సోదరులు 14 బస్తాలు, నాదెండ్ల రాధాకృష్ణ, ఒక కట్ట ధాన్యం, కుర్ర శివరామకృష్ణ, ఒక కట్ట ధాన్యం అందజేసినట్లు తెలియజేశారు

## ఎస్సై సురేష్ ని సన్మానించిన రణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్




**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** జనవరి 26 రిపబ్లిక్ డే రోజు హనుమాన్ జంక్షన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెలుగుల సురేష్ ని కృష్ణాజిల్లాకలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సురేష్ ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు గొట్టాపు ప్రవీణ్, రాణా వెల్ఫే సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్, బేతపూడి సురేష్, పోతుల సురేష్, ముప్పా గిరిబాబు, సేలం సందీప్, సాలి భాగ్యరాజు, గొర్రెలహరీష్, తదితరులు కలిసి ఎస్సై సురేష్ ను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిమెంట్ రోడ్డును పరిశీలించిన కటకం




**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో గల స్థానిక 8వ వార్డు లోని పందిరి గణేష్ ఇంటి వద్ద నుంచి పులి వర ప్రసాద్ ఇంటి వద్దవరకు అంచనా విలువ సుమారు లక్షలు 6.05 వేల రూపాయలతో కొత్తగా ఏర్పాటు చేయుచున్న సిమెంట్ రోడ్ పనులను పర్యవేక్షించిన సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ ఈ కార్యక్రమంలో ఏఈ కాగిత సీతారామాంజనేయులు వర్క్ ఇన్స్పెక్టర్ మోహన్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోల ద్వారా స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన



**కాకినాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్కూల్‌కు ఆటోల ద్వారా రాకపోకలు సాగించే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం కాకినాడ రామకృష్ణారావు పేటలోని రాజీవ్ గాంధీ మునిసిపల్ హైస్కూల్‌లో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదకరమని తెలిపారు. ఆటోలలో వెనుక వైపు లేదా డ్రైవర్‌కు ఇరువైపులా కూర్చోవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల విషయంలో (3o1), స్కూల్ పిల్లల విషయంలో (6o1) పరిమితిని మించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీబ్రా లైన్ లేని ప్రాంతాల్లో రోడ్డును దాటేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, వివిధ ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. బస్సులలో ఫుట్‌పాత్ ప్రయాణం చేయరాదని, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్--1 సీఐ ఎన్. రమేష్, ట్రాఫిక్--1 పీసీ, ఎస్సైలు పి. కిషోర్ కుమార్, సిహెచ్ కిషోర్ కుమార్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసభ్య పదజాలం మాట్లాడే రాజకీయ నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలి

**- క్లస్టర్ 9 ఇంచార్జ్ కొమ్మారెడ్డి రాజేష్**




**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా క్లస్టర్ 9 ఇంచార్జ్, కొమ్మారెడ్డి రాజేష్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 500 మంది తెలుగుదేశం, జనసేన బిజెపి శ్రేణులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ 9 ఇంచార్జ్ కొమ్మారెడ్డి రాజేష్ మాట్లాడుతూ రాజకీయాలలో అసభ్య పదజాలం ఉపయోగించే నాయకులను రాజకీయాలనుంచి బహిష్కరించాలని ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మైండ్ గేమ్ రాజకీయాన్ని చేస్తున్నారని, వైసీపీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో తెలియకపోతే గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వద్ద శిక్షణ తీసుకోవాలని కొమ్మారెడ్డి రాజేష్ సూచించారు. బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, రాత్రి అనకా పగలనకా దేశ విదేశాలలో పెట్టుబడులు కోసం పరుగులు తీస్తుంటే చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసభ్యపరచలంతో దూషణకు దిగుతున్నారని 11 సీట్లకు పరిమితం చేసిన వారి మైండ్ సెట్ లో మార్పు రాలేదని మార్పు రాకపోతే రాజకీయాల నుండి ప్రజలు వైసిపి పార్టీని శాశ్వతంగా సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రాజేశ్వరరావు అన్నారు. టి ఎన్ టి యు సి నాయకులు జాస్తి భూపతిరావు మాట్లాడుతూ వైసిపి నాయకులు వలె అసభ్య పదజాలంతో మాట్లాడటం తెలుగుదేశం పార్టీ నైజం కాదని గతంలో నారా భువనేశ్వరి అవమానించినందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని. అయినా వైసీపీ నాయకుల్లో మార్పు రాకపోవడం విచారకరమని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించడానికి వైసీపీ నాయకులు ఆడుతున్న మైండ్ గేమ్ రాజకీయం ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ రైతు నాయకులు గుండపనేని ఉమామహేశ్వరరావు, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, తుమ్మల బ్రహ్మాజీ, మాదల శ్రీనివాసరావు, తుమ్మల విష్ణు కుమార్, దన్నే దుర్గారావు, యజరపు రంగారావు,యజరపు శ్రీనివాసరావు, నల్లిపోయిన గోపాలకృష్ణ, కొత్తపల్లి రామకృష్ణ, కాళీ రమేష్, చెన్నుబోయిన బీరయ్య, మొవ్వ వేణుగోపాలరావు, కాటూరి విజయభాస్కర్, కర్ర ప్రసాద్ పాల్, మేడికొండ సూర్య ప్రకాష్, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, దన్నే మల్లికార్జునరావు, కాటుమాల పృథ్వీ, కాటుమాల సన్నీ, వీనం వినయ్ కుమార్ ,బేతా శేష్ కుమార్, అన్నే అనిల్, పోతుమర్తి శివరామకృష్ణ, చొక్కాపు సత్య, మద్దాల వెంకటేశ్వరరావు, సాధనబోయిన సురేష్, మోటూరు శేఖర్, సంసోను, మండల అప్పారావు, కుమారస్వామి, యోగేశ్వరరావు, ఖనిజం సాంబశివరావు, కొడాలి చిట్టిబాబు, సాయిల పనింద్ర, చలసాని శ్రీనివాసరావు, పొట్లూరి జగన్, రెడ్డి వీరాంజనేయులు, దాసు,లంక అజయ్, అక్కినేని కృష్ణాజి, మూల్పూరి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు కోనసీమ, టూరిజం అభివృద్ధి కృషి చేయాలి: కలెక్టర్ ఆర్ మహేష్



**అమలాపురం,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** కోనసీమ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరని ఆ దిశగా కోనసీమ టూరిజంప్లాన్‌లో హోటల్స్, రిసార్టులు, వాటర్ స్పోర్ట్స్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులను ఆకర్షిం చడంలో పర్యాటక శాఖ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు టూరిజం కౌన్సిల్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి పలు అభివృ ద్ధి, కార్యాచరణ ప్రణాళి కలు అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ టూరిజం ప్లాన్ లో పెట్టుబడిదారుల పాత్ర ఎంతో ముఖ్యమని,ఏపీ పాలసీ ప్రకారశీ అభివృద్ధికి కోనసీమ ప్రాంతం ఎంతో అనువైనద న్నారు. జిల్లాలో 5 ప్రధాన దేవాలయాలు టెంపుల్ టూరిజం ప్లానుకు ఫీజిబిలిటీ అధ్యయనాలు పూర్తి కాబడి ఈ నెలాఖ రుకు డిపిఆర్లు సిద్ధమవు తాయన్నారు. పాసర్లపూడి గెస్ట్ హౌస్ నిర్వహణకు టెండర్లు పిలవాలన్నారు. హోమ్ ఇస్తే యాజమాన్యా లు డెవలపర్స్ తో అగ్రిమెంట్లు టూరిజం శాఖ మధ్యవర్తిత్వంతో కుదు ర్చుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న అన్ని లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీ లు నిర్వహించేందుకు గల అవకా శాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇరిగేషన్ కాలువలు సమీపంలో ఉన్న కట్టడాలను గుర్తించి వాటి స్థితిగతుల నివేదిక రూపొందించి ఈ నెల 15వ తేదీలోగా సమర్పించాలన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న భూములను పర్యాటక హబ్బుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం పర్యాటక శాఖలతో ఒప్పందం కుదిరిచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజోలు మండలం రామరాజులంక వద్ద 50 ఎకరాలు భూమికి మ్యాపు లు జియో కో-ఆర్డినేట్స్ తో సహా వివరాలు సేకరించి సీసీఎల్ఏ కు ఏపీ టూరిజంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నివేదిక సమర్పించి అభివృద్ధికి చర్యలు చేపడతా మన్నారు. టెంపుల్ టూరిజం బీచ్ టూరిజం లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు ప్రకృతి సౌందర్యం రమణీ యతను ఆస్వాదించేందుకు వీలుగా టూరిజం అభివృద్ధికి చేప ట్టాల్సిన చర్యలు గూర్చి సమీక్షిం చారు.కోనసీమ జిల్లా టూరిజం అభివృద్ధికి ఆల యాలు,బీచ్‌లు, డ్రాగన్ పడవల పోటీలు, ప్రకృతి సౌందర్యం ప్రధాన ఆకర్షణ నిలుస్తుంద నడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేద న్నారు. ఏకీకృతంగా అభివృద్ధి చేస్తే జిల్లా ఆర్థిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 93 కి.మీ. తీర ప్రాంతాన్ని ఇన్వెస్టర్లకు అందించి, శుభ్రత, భద్రత,పార్కింగ్ సదుపా యాలు ఏర్పాటు చేసి సుండెస్ వ్యూస్ ప్రమోట్ చేయాలన్నారు.డ్రాగన్ పడవల పోటీలు లొల్ల లాకులు, గోదావరి డెల్టా వద్ద సంక్రాంతి,గోదావరి ట్రోఫీ పోటీలను ఇంట ర్నేషనల్ లెవెల్‌కు మార్చి లైవ్ స్ట్రీమింగ్ చేయాలన్నారు.ఆహ్లా దకర ప్రకృతి సౌందర్యంతో పాటుగా గోదావరి బ్యాక్ వాటర్స్, మడ అడవులను విస్తృతంగా పెంచుతూ ప్రకృతి విపత్తులను తట్టుకునే దిశగా పటిష్ట మైన చర్యలను చేప ట్టాలన్నారు. ఈ చర్యలతో కోనసీమ టూరిజం హబ్‌గా మారెందుకు అవకాశాలు వస్తాయన్నారు హోమ్ స్టే ల ద్వారా పూర్వపు వారసత్వ సంస్కృతి సాంప్రదాయ అనుభూతిని పర్యాట కులకు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా 23 హోమ్ స్టేలను గుర్తిం చడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.నిశాంతి, ఆర్డీవో పి. శ్రీకర్, జిల్లా పర్యటక శాఖ అధికారి అన్వర్, జిల్లా అట వీశాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, అయినవిల్లి ఈవో సత్యనారాయణ రాజు, అప్పన్నపల్లి ఈవో రాంబాబు రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## తోకల సిద్దార్థ రెడ్డి కి లూసియానా యూనివర్సిటీ హానరి డాక్టరేట్ ప్రదానం





**అమలాపురం,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జిల్లా చేందిన కందికుప్ప గ్రామానికి చెందిన కీ.శే.తోకల రెడ్డి మనవడు కీర్తిశేషులు తోకల రామ్మూర్తి కుమారుడు సిద్దార్థ రెడ్డి మిలటరీ ఇంజనీరింగ్ సర్వీసు లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ గా వీరు చేసిన సేవలకు,ఇంజనీరింగ్ లో రీసెర్చ్ కు గుర్తింపుగా లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ యు ఎస్ ఏ వారిచే పూణే లో హానరి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు నల్లి శ్రీనివాస్ ,ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు తోకల వరదరాజ సాంచి,పెయ్యల పవన్ సూర్య,కాళ్ళూరి కృష్ణమోహన్,నరాల శివ ,చేవల రాజేష్ ప్రజాసంఘాలు నాయకులు హర్షం వ్యక్తం చేసినారు.

## నేడు వైసీపీ విస్తృతస్థాయి సమావేశం



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు పెడన నియోజకవర్గం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం పెడన వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈ సమావేశం అత్యంత ముఖ్యమైనది ఎందుకంటే పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం కావున ప్రతి మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అభిమానులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కార్యాలయం నుంచి ప్రతినిధి కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు కృష్ణాజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలికులు జెట్టి గురునాథం విచ్చేయుచున్నారు ఈ సమావేశాన్ని ప్రతి గ్రామం నుంచి ప్రతి కార్యకర్త నాయకులు విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ముగిసిన రివ్యూ మీటింగ్



**విస్సన్నపేట,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఆర్డబ్ల్యూఎస్, సచివాలయశీ ఉద్యోగులు మరియు హౌసింగ్ అధికారులతో ఎంపీడీవో చిన్న రాట్నాలు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణ, ఆర్డబ్ల్యుసిఏఈ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కూచిపూడి వాసుదేవరావుకు బాధ్యతలు



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కృష్ణా జిల్లాకు చెందిన నాయకుడు కూచిపూడి వాసుదేవరావు డా. ఎన్ భూషణ్ లకు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసంవీరు చేస్తున్న కృషిని గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ పదవిలో నియమించారు. ఈ నియామకంపై వాసుదేవరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో స్థానం కల్పించిన అధినేత రామచంద్రయాదవ్ కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అన్నారు.కృష్ణా జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి, ముఖ్యంగా తీరప్రాంత ప్రజలు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తాను. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ అధినేత ఆశయ సాధనకు పనిచేస్తాను అని ఇద్దరు నాయకులు అన్నారు.

# వైభవపేతంగా రథం తిరునాళ్లు

● శ్రీ రామలింగేశ్వర నగర్‌లో శనీశ్వర తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ ● స్వామివారి సేవలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** శనీశ్వర స్వామివారి విగ్రహానికి నేరుగా తైలాభిషేకం చేసుకునే అవకాశం బహు అరుదు అని,అలాంటిది శ్రీ సుఖశామాల సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అటువంటి అవకాశం కలిగించటం భక్తులకు మహాద్భుత సౌభాగ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని శ్రీ రామలింగేశ్వర నగర్‌లో శనీశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవం మరియు స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భక్తజన బృందంతో కలిసి పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు.అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నవితరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారతదేశంలో మహారాష్ట్రలోని శని సింగనాపూర్ గ్రామంలో భక్తులకు నేరుగా శనీశ్వర స్వామి విగ్రహానికి తైలాభిషేకం చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా నందిగామ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన శనీశ్వర స్వామి విగ్రహానికి కూడా భక్తులు నేరుగా తైలాభిషేకం చేసుకునే అపూర్వ అవకాశం కల్పించబడటం ఎంతో విశేషమని పేర్కొన్నారు. శనీశ్వర స్వామి విగ్రహావిష్కరణ జరిగి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ఆలయంలో భక్తులు తమ తమ బాధలను, కష్టాలను స్వామివారికి విన్నవించుకుంటూ నేరుగా తైలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి అరుదైన ఆధ్యాత్మిక అవకాశాన్ని నియోజకవర్గంలో కల్పించడం నిజంగా హర్షణీయమని, భక్తుల విశ్వాసంతో ఈ ఆలయం మరింత ఖ్యాతిని పొందుతుందని అన్నారు. అనంతరం శ్రీ సుఖశామలాంబ రామలింగేశ్వర స్వామివార్లు అధిరోహించిన రథం తిరునాళ్లు అత్యంత వైభవ విధంగా పురవీధులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ప్రధాన అర్చకులు,మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక.

**ఆలయ స్థల జాత ఉప్పలోజి రామచంద్ర చారి,**





**కీసర,నాగారం ఫిబ్రవరి 02:(వార్తా ప్రభ)**గ్రేటర్ హైదరాబాద్ నాగారం లో నీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవస్థానం సమితి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రి.నెం.386/2004. మాఘ పౌర్ణమి ఆదివారం నాడు దేవాలయపు పాత కమిటీని నిస్క్రమింప చేసి కొత్త కమిటీ నిర్వాహక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఇక ముందు దేవాలయంలో జరగబోయే కార్యక్రమాలు ఈ కొత్త కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతాయనిదేవాలయ కమిటీ సభ్యులు అన్నారు. నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులుఆలయ స్థల దాత ఉప్పలోజి రామచంద్ర చారి,వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే అనిల్ కుమార్, అధ్యక్షులు ఉప్పలజి మురళి చారి,ప్రధాన కార్యదర్శి,టి మాధవ్,ఉపాధ్యక్షులు ఎంవినోద్, కోశాధికారి బి.రామచంద్రరావు.**కార్యవర్గ సభ్యులు:** కె చంద్రమౌళి యాదవ్,పల్లపు సాంబయ్య,కెవిజయ్ కుమార్, ఎం నాగేంద్ర,వర్కింగ్ మెంబర్ బి శరణ్ కుమార్ శాస్త్రి ఆలయ అర్చకులు) తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మల కళ్యాణం

**ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన**





**కుత్బుల్లాపూర్/దుండిగల్ ఫిబ్రవరి 2, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దైవాన్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించడమే కాకుండా, ఐక్యతను మరియు సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మరెడ్డి, ఎం. యాది రెడ్డి, విజయ్ గౌడ్, చింత సురేష్, ఆకుల యాదయ్య, చింత మల్లేష్, భుజంగ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా యాదవ్, బాల్రాజ్, జి. సత్యనారాయణ, ఎం. జంగారెడ్డి, నవీన్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధునోళ్ల సంజీవ రెడ్డి, మైసి గారి శ్రీనివాస్, శివ, గురువ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి: ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి



**దుండిగల్ ఫిబ్రవరి 2, (వార్తాప్రభ)** : దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్, రూహీబాబా దర్గా సమీపంలో స్పృహ తప్పి పడిపోయి చికిత్స పొందుతున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత నెల (జనవరి) 27వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో దర్గా పక్కన గల ఖాళీ స్థలంలో సుమారు 50 ఏళ్ల వయస్సు గల వ్యక్తి స్పృహ తప్పి పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, సదరు వ్యక్తి భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అతనిని మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జనవరి 30వ తేదీ ఉదయం అతను మరణించాడు. మృతుడు మెరూన్ కలర్ మరియు పసుపు రంగు లైన్స్ గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని, ప్యాంటు లేదని, మృతుడి వివరాల కోసం చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి సమాచారం లభించలేదని. కావున పై వివరాలు గల వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టి ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే దుండిగల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఆశయాలకు గండి!!

● జీఎం కాలనీ రోడ్లపై ప్రైవేట్ బస్సుల రాజ్యం ● రోడ్లు వేసింది బస్సుల పార్కింగ్ కోసమేనా? ● నిబంధనలను తుంగలో తొక్కుతున్న బస్సు యజమానులు ● రోడ్డు సగం ఆక్రమిస్తున్న ట్రావెల్స్, స్కూల్ బస్సులు ● వీక్లీ మార్కెట్ దారిలో నిత్యం నరకప్రాయం ● ట్రాఫిక్ కార్యాలయం పక్కనే ఇబ్బందికర చిత్రాలు






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పట్టణంలోని ప్రధాన రహదారులు ప్రయాణికుల కోసం కాకుండా ప్రైవేట్ బస్సుల పార్కింగ్ కోసమే వేసినట్లుగా తయారయ్యాయని స్థానికులు అలాగే వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి ప్రజలకు వెసులుబాటు కల్పించాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇరుకు రోడ్లను విస్తరించి అభివృద్ధి చేస్తుంటే, కొంతమంది బస్సు యజమానుల నిర్వాకం వల్ల ఆశయాలన్నీ తూట్లు పొడుస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా జీఎం కాలనీ నుండి వీక్లీ మార్కెట్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై నిత్యం భారీ బస్సులను రోడ్డుకు అడ్డంగా నిలిపివేయడం ఒక పరిపాటిగా మారింది, దీనివల్ల సాధారణ వాహనదారులు, అంబులెన్సులు కనీసం వెళ్ళడానికి కూడా దారి లేక ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోతున్నారు. "ఎవరు ఎక్కడ పోతే మాకేంటి, మా వ్యాపారం మాదే" అనే అహంకార పూరిత భావనలో ప్రైవేట్ ట్రావెల్స్, బడి బస్సు యజమానులు ఉన్నారని, వారు బహిరంగంగానే ప్రభుత్వ యంత్రాంగాన్ని అలాగే ట్రాఫిక్ నిబంధనలను ధిక్కరిస్తూ రోడ్లపైనే పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ అరాచకం కొనసాగుతోందని, ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగా రోడ్లు సుగమంగా ఉండాలంటే తక్షణమే ఈ అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ బస్సులను నగర శివార్లకు లేదా నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలకు తరలించి, సామాన్య ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయాలని, లేనిపక్షంలో నిరసనలు తప్పవని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

# ఆపరేషన్ స్మైల్ సక్సెస్!!

● 166 మంది బాలలకు విముక్తి ● బాల్యానికి భరోసా పోలీస్ ● చట్టం కళ్లుగప్పితే కఠిన చర్యలు ● సమాజ బాధ్యతగా బాల కార్మిక నిర్మూలన ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)** చట్టం కళ్లుగప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరికలు చేశారు. ఈ మేరకు సోమవారం వెల్లడించిన పత్రిక ప్రకటనలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన 'ఆపరేషన్ స్మైల్-' కార్యక్రమం ద్వారా మొత్తం 166 మంది బాల కార్మికులను విముక్తి చేసినట్లు కమీషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 48 మంది, మంచిర్యాల జిల్లాలో 118 మంది బాలలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 20 కేసులు నమోదు చేసి 20 మందిని అరెస్ట్ చేశామని పోలీస్, లేబర్, చైల్డ్ వెల్ఫేర్ వంటి వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో హోటళ్లు, మెకానిక్ షాపులు, కంపెనీలలో తనిఖీలు చేపట్టి, విముక్తి పొందిన బాలలకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు, చిల్డ్రన్ హోమ్‌లకు అప్పగించామని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సమాజ బాధ్యత అని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. తప్పిపోయిన అలాగే అనాథ బాలల సమాచారం తెలిస్తే వెంటనే 1098, డయల్ 100కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. బాలల భద్రతే లక్ష్యంగా భవిష్యత్తులోనూ ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేస్తూ, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని ఆయన అభినందించారు. చిన్నారి చేతులకు పనిముట్లు కాకుండా పుస్తకాలు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

## పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థను విస్తృత పరుస్తున్నాం

**- ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది.రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ప్రధాన మురుగునీటి పైపులైన్ పనులకు పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.నల్లగండ్ల హుడా కాలనీ మెయిన్ నాలా నుంచి 7 ఎం.ఎల్.డి సామర్థ్యం గల నల్లగండ ఎస్‌టీపీ ప్లాంట్ వరకు 600 ఎంఎం నుంచి 200 ఎంఎం డయా గల ఆర్‌సీసీ పైపులతో ఆధునిక డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయనున్నారు.పైపుల తయారీ నుంచి వేయడం,జాయింటింగ్,పరీక్షల వరకు అన్ని పనులు ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపడతారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థను విస్తరిస్తున్నామని తెలిపారు.కాలనీ నుంచి కాలనీకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన లెవల్స్‌తో పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు.గత ఐదేళ్లుగా బస్తీ వారీగా సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు.మంచినీటి పైప్‌లైన్లు,భూగర్భ డ్రైనేజీ,సీసీ రోడ్లు,ఫ్లైఓవర్లు,పాత పైప్‌లైన్ల పునర్నిర్మాణం,పార్కుల అభివృద్ధి వంటి పనులు గచ్చిబౌలి డివిజన్ రూపురేఖలను మార్చాయని పేర్కొన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ,ప్రతి కాలనీలో మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి,జిహెచ్ఎంసీ ఉన్నతాధికారులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,స్థానిక నేతలు,కార్యకర్తలు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా ధ్యేయం.

**శాసనసభ్యులు అరికేపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ)**:మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్,ప్రగతి ఎన్‌క్లేవ్,హెచ్ఎంటీ స్వర్ణపూరి కాలనీ,బీకే ఎన్‌క్లేవ్,న్యూ కాలనీ,మయూరి నగర్ కాలనీల్లో రూ.2 కోట్ల 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం,కమ్యూనిటీ హాల్ నిర్మాణం,పార్క్ అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడతామని గాంధీ స్పష్టం చేశారు.అనంతరం మయూరి నగర్ రాక్ గార్డెన్ పార్క్‌ను ప్రారంభించారు.సుందరికరణ,వాకింగ్ ట్రాక్,సకల సౌకర్యాలతో పార్క్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ఈ పార్క్ వృద్ధులు ,పిల్లలు,కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని కాలనీల్లో పార్కులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్

## తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా మేకల కార్తీక్ యాదవ్



**హైదరాబాద్: ఫిబ్రవరి 2:(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన యువ నాయకులు మేకల కార్తీక్ యాదవ్‌ను నియమించారు. యువతలో ఆయనకున్న ఆదరణ, పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్రను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఈ బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల కార్తీక్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. పీఏసీ సభ్యుడిగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రయాదవ్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధినేత ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి, యువత సమస్యలపై పోరాడటానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, వారి మద్దతును కూడగడతానని ఆయన స్పష్టం చేశారు.

## రంగారెడ్డి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ని కలిసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే.



**ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 2):** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల డిస్ట్రిక్ట్ మేనేజర్ హరీష్ ని కలిసి రేషన్ డీలర్ల సమస్యలను ప్రస్తావించారు. సర్కిల్--3 పరిధిలోని 105 రేషన్ షాపుల డీలర్లు ప్రతినెల కొంగరకలాన్ గోడౌన్‌కు వేలిముద్రల కోసం రావాల్సి వస్తుండటంతో రవాణా, దూరం (35 కిలోమీటర్లు), వికలాంగులు--మహిళా డీలర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సకాలంలో బియ్యం రాకపోవడం, వసతుల కొరత అంశాలను వివరించి,ప్రత్యామ్నాయంగా బడంగ్‌పేట్ గోడౌన్‌కు తరలించాలని సూచించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ సహా పలువురు నాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా

● ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ( ఫిబ్రవరి 2)**:వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందిస్తూ, కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, అసోసియేషన్ పదాధికారులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మున్సిపల్ ఎన్నికలు: 15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**ఎల్బీనగర్/ వార్తప్రభ( ఫిబ్రవరి 2)**: ఆమనగల్ పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో 15 వార్డులకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బీఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో విజయం సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడిటోరియల్

## రంగంలోకి మూడు కొత్త పార్టీలు

ఏపీలో కొత్తగా మూడు పార్టీలు రాబోతున్నాయని అంటున్నారు. ఈ పార్టీలు 2029 ఎన్నికల్లో తమ లక్ ని పరీక్షించుకోబోతున్నాయి. ఏపీలో ఇప్పటికే అనేక పార్టీలు ఉన్నాయి. కూటమిలో టీడీపీ జనసేన బీజేపీ ఉంటే విపక్షంలో వైసీపీ ఉంది. ఇక కాంగ్రెస్ కమ్యూనిస్టులు, లోక్ సత్తా, ఆం ఆద్మీ, జై భీం, జేడీ లక్ష్మీనారయణ జై భారత్ పార్టీలు ఉన్నాయి. ఇపుడు మరో మూడు పార్టీలు పురుడు పోసుకుంటున్నాయని టాక్ నడుస్తోంది. ఏబీవీ నాయకత్వంలో : మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు నాయకత్వంలో కొత్త పార్టీ ఏర్పాటుకు చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన ఇప్పటికే వివిధ వర్గాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారని అలాగే భావ సారూప్యం కలిగిన వారితో ఆయన డిస్కషన్స్ పెడుతున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి తన కొత్త పార్టీని రంగంలో ఉంచాలని వీలైనంత మేరకు ప్రభావం చూపించాలని భావిస్తున్నారు ఇక మాజీ వైసీపీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా కొత్త పార్టీ దిశగా ఆలోచనలు చేస్తున్నారు అని అంటున్నారు. ఆయన వైసీపీకి చెందిన ఒకనాటి తన మిత్రులను కదిపి చూస్తున్నారు అని అంటున్నారు. అలాగే సీఎమలో బలమైన సామాజిక వర్గం నుంచి పెద్దలను కొందరిని ఆకట్టుకుని పార్టీని పెట్టాలని అనుకుంటున్నారని అంటున్నారు. ఆయన వైసీపీలో నంబర్ టూగా వ్యవహరించారు. దాంతో ఏపీ మొత్తం రాజకీయం ఆయనకు తెలుసు. అందువల్ల తన పార్టీని జనంలో ఉంచే ప్రయత్నం అయితే ఆయన చేస్తున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు రాయలసీమ కేంద్రంగా కొత్త పార్టీ రానుందని అంటున్నారు. ఈ పార్టీ గ్రేటర్ రాయలసీమ అంటే ఉమ్మడి ఆరు జిల్లాలనే లక్ష్యంగా చేసుకుని ఏర్పాటు కాబోతోంది అని అంటున్నారు. ఈ పార్టీ లక్ష్యం సీమలో తమ బలాన్ని పెంచుకోవడం అలాగే రెండు ప్రధాన పార్టీల మీద ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకోవడంగా ఉంది అని అంటున్నారు. ఈ కొత్త పార్టీనీ కనుక పెడితే వైసీపీకి రాజకీయంగా ఇబ్బంది వస్తుందా అన్న చర్చ కూడా సాగుతోంది.ఏతా వాతా తేలేది ఏంటి అంటే 2029 నాటికి డజన్ పార్టీలు రంగంలోకి దిగుతాయని అంటున్నారు. ఈ పార్టీల నాయకత్వాలు తమ ఇమేజ్ నే ఫణంగా పెట్టి పార్టీని నడపాలని చూస్తున్నారు. తమకు సొంత సామాజిక వర్గంలో బలం ఉందని ఆ సామాజిక వర్గాలలో ఉన్న అసంతృప్తి తనకు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాకుండా తాము ఎంతో కొంత ప్రభావం చూపిస్తే రేపటి రోజున తమకు రాష్ట్ర రాజకీయాల్లో తగిన గుర్తింపు ఉంటుందని భావించే ఈ రకమైన సాహసానికి దిగుతున్నారు అని అంటున్నారు. అయితే ఏపీ రాజకీయం పూర్తిగా డివైడ్ అయిపోయింది. కూటమి వర్సెస్ వైసీపీగా విభజన జరిగిపోయింది అని విశ్లేషిస్తున్న వారూ ఉన్నారు. గెలిచే పార్టీలకు ఓట్లేసే తీరు కూడా కొత్త పార్టీల ఉనికికి ఇబ్బందిగా మారుతోంది అని అంటున్నారు. గతంలో అయితే ఇండిపెండెంట్లు కూడా గెలిచేవారు, కానీ ఇపుడు అలాంటి వాతావరణం లేదు, ఏపీ అసెంబ్లీలో ఇండిపెండెంట్లు చూసి చాలా కాలం అయింది. అలాగే ఎంతో చరిత్ర ఉన్న కమ్యూనిస్టులు కాంగ్రెస్ కే డిపాజిట్లు రాకుండా చేస్తున్న రాజకీయం సాగుతోంది. ఏది ఏమైనా కొత్త పార్టీల పుట్టుక అంటే అది ఏపీలో రాజకీయ చైతన్యానికి ప్రతీకగా భావించాలని కూడా అంటున్నారు.

## బీసీవై మైలవరం కన్వీనర్ గా ముప్పసాని భూలక్ష్మి




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 02 (వార్తా ప్రభ ప్రతినిధి):** బహుజన చైతన్యం యువజన పోరాటం అనే లక్ష్యంతో భారత చైతన్య యువజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా నియోజకవర్గ కన్వీనర్ నియమించినట్లు ఆ పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ రాజ్యాంగం లక్ష్యాలు మరియు నియమావళికి అనుగుణంగా పార్టీని ఆయా నియోజకవర్గ స్థాయిలో పూర్తిగా బలోపేతం చేసి పార్టీ సిద్ధాంతాలను పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యతకు సంబంధించి కీలకమైన పదవుల్లో నియోజకవర్గ కన్వీనర్ నియమించినట్లు గా ఓ ప్రకటనలో తెలిపారు. భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తనపై నమ్మకంతో మైలవరం నియోజకవర్గ కన్వీనర్ గా నియమించినందుకు శ్రీమతి ముప్పసాని భూలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధ్యక్షులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా పార్టీ లక్ష్యాలు, నియమావళిని అనుసరించి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

## చురుకుదనము బహుమానము



పోరాటమే మనసుతో
కడు జాగ్రత్త నోటితో
నియంత్రణ కోల్పోతే
పెనుప్రమాదం వాటితో
లేకుంటే ప్రశాంతత
క్షీణిస్తే అన్యోన్యత
నరకమే జీవితంలో
అలజడే సమాజంలో
ప్రతి దానికి సమయమే
ఉన్నది ఓ నేస్తమా!

చేయకు నిర్లక్ష్యమే
సోమరితనం మానవా!
చురుకుదనమే ఓ వరము
లేదంటే బహు నష్టము
సత్ఫాలితాల సాధనకు
ఎంతైనా అవసరము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు
,సెల్:9966414580

# కళా రంగానికి కళారత్న దామోదర గణపతి రావు సేవలు ప్రశంసనీయం

**బొండా ఆర్ట్ గ్యాలరీలో గణపతి రావు సత్కార సభలో ఆకుల శ్రీనివాస్**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2:(వార్తా ప్రభ ప్రతినిధి)** కళారంగానికి దామోదర గణపతి రావు సేవలు ప్రశంసనీయమని ప్రముఖ వ్యాపారవేత్త, సాహితీ పోషకులు ఆకుల శ్రీనివాస కుమార్ కుమార్ ప్రశంసించారు. భవానిపురం లోని గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహన్ రావు ఆర్ట్ గ్యాలరీలో శ్రీకృష్ణదేవరాయ సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'కళా రత్న' అవార్డు గ్రహీత దామోదర గణపతిరావు ను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ జానపద కళాకారుడిగా విశిష్ట సేవలను దామోదర గణపతి రావు అందజేస్తున్నారని కొనియాడారు. ఆయన మరెన్నో అవార్డులను సాధించాలని ఆకాంక్షించారు. ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ బొండా జగన్మోహన రావు మాట్లాడుతూ జానపద గేయాలను ఉర్రూతలూగించేలా పాడటంలో దామోదర గణపతిరావు ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించడం అభినందనీయమని అన్నారు. జానపద కళాకారుడుగా ఆయన మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నరహరిశెట్టి శ్రీహరి, ప్రముఖ వ్యాపారవేత్త కొణిజేటి రమేష్, దినవహి వారి సత్రం మాజీ చైర్మన్ పైలా పాపారావు తదితరులు మాట్లాడుతూ దామోదర గణపతి రావు కళారంగానికి అందజేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దామోదర గణపతి రావు మాట్లాడుతూ జానపద కళల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుండటం మంచి దృక్పధమని అన్నారు. జానపద గేయాలు ప్రజలను ఇట్టే ఆకర్షిస్తాయని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సినీ నటులు అల్లాడి రాజేంద్రప్రసాద్, పప్పుల సత్యవతి, గాయకులు కంకటాల జ్ఞానేశ్వరి, బొల్లాపల్లి సంగీత, మీసాల రమణ, పోరాపు మన్మధ, షేక్ గౌసియాలను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కళాకారులను డాక్టర్ బొండా జగన్మోహనరావు సతీమణి బొండా లక్ష్మీ కుమారి పసుపు కుంకుమ, చీరలను పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సమాజ సేవా సంఘం నాయకులు తోట మార్తాండ కుమార్, పి. నాగరాజు, యు. లక్ష్మీనారాయణ, ఆకుల ప్రసాద్, ఐ ఎన్ టియుసి నాయకులు గర్రె ప్రసాద్, దుర్గా బ్యాంక్ మాజీ చైర్మన్ కొరగంజి ప్రభాకర్ రావు ( భాను), దుర్గా బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ అల్లం పూర్ణచంద్రరావు , వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు శెట్టి సురేష్ బాబు, లింగమనేని సీతయ్య, నామాల అశోక్ శ్రీ కుమార్, ముత్తం శెట్టి దుర్గా కిషోర్, కోడెబోయిన విజయసాయి-ఇందిరా ఆరాధ్య దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాపులను బీసీలను రెచ్చగొట్టాలనే ప్రయత్నం మానుకో జగన్!

**నమ్మి భాను ప్రకాష్ యాదవ్**




**విజయవాడ పశ్చిమ 2 ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ కార్యాలయంలో జరిగిన ఓ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డిపై పలు విమర్శలు సంధించారు. కోట్లాదిమంది హిందువులే కాకుండా భారత్ దేశ సనాత ధర్మాన్ని ఆచారాల్ని గౌరవించే విదేశీయులు సైతం నమ్మకంతో భక్తితో తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే దేవాలయంలోని పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని డబ్బుల కక్కుర్తి తో ఒక చుక్క నెయ్యి లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని క్షీణింప చేసే కొన్ని రకాల కెమికల్స్ తో తయారు చేసి దోచుకున్నారని బయటపడడంతో!షిట్టు కోర్టుకి ఇచ్చిన చార్జిషీట్ లోని అంశాలను వక్రీకరిస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చేసిన ప్రయత్నం కూడా విఫలమవడంతో మరో పక్క ఈ విషయంపై చర్చిద్దాం అని ఈనెల 11 వ తారీకు జరిగే సమావేశానికి మీ 11 మంది ఎమ్మెల్యేలతో వచ్చే ధైర్యం నీకు ఉందా అని టిడిపి మంత్రులు వేసిన సవాల్ నుంచి తప్పించుకోవడానికి జగన్మోహన్ రెడ్డి మరో కొత్త డ్రామాకు తెర తీస్తున్నాడన్నారు!అందులో భాగంగానే నిన్న ఉద్దేశపూర్వకంగా నే అంబటి రాంబాబు ఆ ఫ్లెక్సీ దగ్గరికి వెళ్లి నానా యాగి చేయడమే కాకుండా గత ఐదు ఏళ్ల పాలనలో కుంటిపడిపోయిన ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో పెట్టడానికి ఎంత కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి వారిని పట్టుకుని అంత హీనమైన మాటలు మాట్లాడడం జరిగిందన్నారు!తదుపరి ప్రభుత్వం నుంచి వచ్చే చర్యలను ఆసరాగా తీసుకొని తన కాపు సామాజిక వర్గానికి నష్టం జరిగిందన్నట్టు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారని,ఇదే వరుసలో జోగి రమేష్ తో ప్రెస్ మీట్ పెట్టించి నారా లోకేష్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి తర్వాత జరిగే దాన్ని అవకాశం తీసుకుని బీసీలను రెచ్చగొట్టాలనే ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డిని దుయ్యబట్టారు. గతంలో స్వామివారికి ఏడుకొండలు ఎందుకు అన్నందుకు తన తండ్రికి ఏం గతి పట్టిందో చూసాంఎన్నో అక్రమాలు చేసి న కేసులలో ఉన్నప్పటికీ ఈ లడ్డు విషయంతో వైసిపి పార్టీ భూస్థాపితం అవడం ఖాయమని విమర్శించారు!

# ప్రతి ఫిర్యాదుకు సంతృప్తి కరమైన మరియు శాశ్వత పరిష్కారం అందించాలి





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 20 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 7, ఇంజనీరింగ్ 7, పబ్లిక్ హెల్త్ 4, రెవెన్యూ 1, ఎస్టేట్ 1 మొత్తం కలిపి 20 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజీ వి.కామేశ్వరరావు, ఆర్ఎఫ్ఓ మాల్యాద్రి పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి లో జంతు అవశేషాలు వున్నాయని ఎన్.డి.డి.బి నిర్ధారించింది

**రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఊతం**

**రాష్ట్ర టిడిపి నాయకులు మాదిగాని గురునాథం వెల్లడి**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసిపి హయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో వాడిన కల్తీ నెయ్యిలో జంతు అవశేషాలు వున్నాయని ఎన్.డి.డి.బి నిర్ధారించిందని టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం తెలిపారు. కల్తీ నెయ్యి విషయం లో వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ....దేశ ప్రగతి తో పాటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2026 ను స్వాగతిస్తూ సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎమ్ఈలు, హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్, బయో ఫార్మా, అరుదైన ఖనిజాలు , తయారీ రంగం , ప్రత్యేక ఆర్థిక మండళ్లు (ఎస్.ఈ.జెడ్స్) తదితర రంగాలకు ప్రోత్సాహకాల ద్వారా ఉపాధి కల్పన ఈ బడ్జెట్ తోడ్పడుతుందన్నారు. రైతులు, మత్స్య కారులు, నేత కార్మికులు, దివ్యాంగులు, మహిళలు, యువత సంక్షేమ కోసం ప్రకటించిన పలు చర్యలు ఈ బడ్జెట్ యొక్క మానవీయ కోణాన్ని ఆవిష్కరించాయన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ కి అలవాటు పడ్డ ఎమ్మెల్యే జగన్ తన బ్యాచ్ తో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించటానికి ఒక ప్రణాళిక బద్దంగా ప్రయత్నిస్తున్నారని...అయితే వైసిపి నాయకుల డ్రామాలు అర్థమైన ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి రాష్ట్రంలో భూస్థాపితం కావటం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న ) పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన ఈవోగా సింగంశెట్టి అర్జున్ రావు బాధ్యతలు స్వీకారం





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 వ,డివిజన్ లోని వాగు సెంటర్ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన ఈవోగా సింగంశెట్టి అర్జున్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు, తొలిత స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఆయన ఈవో గా జాయినింగ్ రికార్డ్ మీద సంతకం చేశారు, అనంతరం ఆలయ అర్చకులు డాక్టర్ విన్నకోట శ్రీనివాసరావు శర్మ, పరాశరం పవన్ కుమార్ ఆచార్యులు మంత్రోచరణతో ఆశీర్వచం చేశారు, అనంతరం పాత ఈవో వై సీతారామయ్య, చేతుల మీదగా బాధ్యత స్వీకరించారు

## ప్రాంగణ ఎంపికల్లో కెబిఎన్ కళాశాల విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 2:(వార్తా ప్రభ ప్రతినిధి)**ెంగళూరు కేంద్రంగా పనిచేసే ఎడ్యుటెక్ కంపెనీ ఇంటెలీపాట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రూ. 8 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఎం.సి.ఎ విద్యార్థులు ముగ్గురు, డిగ్రీ విద్యార్థులు 9 మంది ఈ ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ప్లేస్ మెంట్ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, మాక్ ఇంటర్వ్యూ తదితర విభాగాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సోమవారం కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు, పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రమేష్ విద్యార్థులను అభినందించారు.

## వన్ ట్రాఫిక్ పోలీసుల టాక్టికల్ అర్బానిజం స్పెషల్ డ్రైవ్





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ పర్వీన్ బేగం సూచన మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి రామ చందర్రావు ఆదేశాల మేరకు, వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రావు సోమవారం "టాక్టీకల్ అర్బనిజం "స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దానిలో భాగంగా సోమవారం కాళేశ్వర మార్కెట్ నుండి భవనారాయణ స్ట్రీట్ వరకు, అక్కడి నుండి పులిపాటి వారి వీధి నుండి వాటర్ ట్యాంక్ రోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు,ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న ఉన్న వివిధ రకాలైన షాపుల వస్తువులను తొలగించారు. ఆ షాప్ ల యజమానులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించారు అలాగే రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయిస్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించారు. షాపులు ముందు ఇష్టం వచ్చినట్టు పార్కింగ్ చేసిన 31 ద్విచక్ర వాహనాలకు స్పాట్ చలనాలు విధించి,అందుబాటులో ఉన్న పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసుకోవాలి అని సూచన చేశారు. మీరు ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ ఇదేవిధంగా ఉండిన యెడల ట్రాఫిక్ పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1, ఎస్ఐ ఓంకార్ , మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4వేల మందికి నేత్ర వైద్యం...



**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 2:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో వై.జగన్మోహనరావు మెమెరియల్, చైల్డ్ ఐ--కేర్, లయన్స్ డ్రిస్టిక్ సర్వీస్ ట్రస్ట్ సహకారంతో 4వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థి, విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో కళ్ల జోడు అవసరం ఉన్న వారు 300మంది ని గుర్తించారు. వారికి కళ్ల జోళ్లను జాస్తి మిథున్ కొండపల్లి నాగార్జునా స్కూల్ పూర్వ విద్యార్థిచే సోమవారం అందించారు. జిల్లా పూర్వ గవర్నర్ దేవినేని జోని కుమారి చేతుల మీదుగా విద్యార్థులకు కళ్ల జోళ్ళు పంపిణీ చేశారు. జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు మేరుగు పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్నికల్లో హైడ్రామా!!

- బీజేపీ అభ్యర్థిని బెదిరించి నామినేషన్ విత్ డ్రా?
- పిల్లల ప్రాణాలు తీస్తామంటూ ఆగంతకుల హెచ్చరిక
- బలవంతపు వీడియో స్టేట్‌మెంట్
- రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో డ్రామా
- పోలీసుల వేధింపులు.. గంజాయి కేసు పెడతామని బెదిరింపులు
- 1వ వార్డు బీజేపీ అభ్యర్థిని రమా బిశ్వాస్ సంచలన ఆరోపణలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డు బీజేపీ అభ్యర్థి రమా బిశ్వాస్ తనను అలాగే తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా నామినేషన్ ఉపసంహరింపజేశారని రాష్ట్ర ఎన్నికల కమిషన్, డీజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం మధ్యాహ్నం ఎన్టీపీసీ పోలీసులు తన భర్తను పిలిపించి, నామినేషన్ వెనక్కి తీసుకోకపోతే గంజాయి కేసు పెడతామని బెదిరించారని, అలాగే కాంగ్రెస్ అభ్యర్థి అనుచరులు సైతం తన పిల్లల ప్రాణాలకు ముప్పు ఉందని హెచ్చరించారని ఆమె ఆరోపించారు. చివరకు తనతో బలవంతంగా వీడియో స్టేట్‌మెంట్ రికార్డు చేయించి, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సంతకాలు పెట్టించి నామినేషన్ విత్ డ్రా చేయించారని, ఈ విషయంలో తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆమె ఉన్నతాధికారులను వేడుకున్నారు. మా ప్రాణాలకు రక్షణ లేదు. పోలీసులే భయపెట్టి నామినేషన్ విత్ డ్రా చేయించారు. మా కుటుంబానికి ఏదైనా జరిగితే పోలీసులదే బాధ్యత అని రమా బిశ్వాస్ తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారు వెంట బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, హనుమంత్ గౌడ్, రామగుండం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, రావుల రాజేందర్, కొండపర్తి సంజీవ్, మిట్టపల్లి సతీష్, తోట కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## రెండు గంటల వ్యవధిలో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు

### ధన్యవాదాలు చెప్పిన తల్లిదండ్రులు, పోలీస్ శాఖను అభినందించిన స్థానికులు




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ):**మియాపూర్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కుమారుడు సిద్ధార్థ్ (5) సోమవారం ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ సుమారు ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు.అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గమనించి, విచారణ చేపట్టారు.బాలుడి వివరాలు సేకరించి, సుమారు రెండు గంటలపాటు శ్రమించి అతని తల్లిదండ్రులను గుర్తించారు. అనంతరం బాలుడిని క్షేమంగా వారి చెంతకు అప్పగించారు.ఎంత వెతికినా బాలుడు దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే పోలీసులు ముందస్తుగా తమ కుమారుడిని గుర్తించి అప్పగించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.పోలీసుల అప్రమత్తతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### గురువు లకు సన్మానం. పాఠశాల అభివృద్ధికి సహకారం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ):**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ వృత్తులు, హోదాల్లో స్థిరపడి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.తమను తీర్చిదిద్దిన గురువులను సన్మానించి,విద్యార్థి దశలోని అనుబంధాలు,మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అలనాటి అనుభూతులను ఒకరికొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు, ప్రస్తుత విద్యార్థుల క్రీడా అవసరాల కోసం రూ.10,000 నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురాం రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి,పైళ్ళ కృష్ణారెడ్డి,బండ్రు రాజమల్లయ్య, అనంతుల బుచ్చిరెడ్డి,భాస్కరరావు,మధురవాణి హాజరయ్యారు.దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# మునిసిపల్ సమరానికి సర్వం సిద్ధం!!

- ప్రిసైడింగ్ అధికారులకు సన్నద్ధత శిబిరం
- రంగంలోకి 488 మంది అధికారులు
- పోలింగ్ విధుల్లో ఉపాధ్యాయుల మేధోమధనం
- రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ అధికారులకు దిశానిర్దేశం






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లాలో మునిసిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, ఎన్టీపీసీ కాకతీయ కల్యాణ మండపంలో సోమవారం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా తరగతులు విజయవంతమయ్యాయి. అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, శిక్షకులు పోలింగ్ ప్రక్రియలోని మెళకువలను అలాగే అధికారుల బాధ్యతలను కళ్లకు కట్టినట్లు వివరించారు. రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాల నుండి ఎంపికైన సుమారు 488 మంది ఉపాధ్యాయులు, ఇతర అధికారులకు రెండు విడతల్లో ఈ శిక్షణ ఇచ్చారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.పద్మజా రాణి ఈ శిబిరాన్ని సందర్శించి, ఎన్నికల విధుల్లో పాటించాల్సిన పారదర్శకతపై దిశానిర్దేశం చేశారు. అంతర్గాం నుండి శ్రీరాంపూర్ వరకు వివిధ మండలాల అధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్లు, సాంకేతిక సిబ్బంది సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఓటింగ్ రోజున తలెత్తే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో శిక్షకులు కేడం శ్రీనివాస్ బృందం ప్రాక్టికల్‌గా వివరించడం విశేషం. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలపై పట్టు సాధించాలని, అప్పుడే ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగుతుందని అధికారులు ఉద్ఘాటించారు. భారీ సంఖ్యలో హాజరైన సిబ్బందితో కల్యాణ మండపం సందడిగా మారగా, మునిసిపల్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసింది. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించడమే లక్ష్యంగా ఈ మేధోమధన కార్యక్రమం సాగింది. చివరగా, అధికారుల సందేహాలను నివృత్తి చేస్తూ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయి భరోసానిచ్చింది.

# నిజాలను నొక్కేయడమే బీజేపీ నైజం!!

- రాహుల్ గాంధీ గొంతు నొక్కడం సిగ్గు చేటు
- గతాన్ని తవ్వి నెహ్రూపై నిందలా?
- చైనా సరిహద్దు వివాదంపై చర్చ ఏది?
- రెడ్ ఫోర్ట్ దాడిపై మౌనం ఎందుకు?
- సత్యం కోసం రాహుల్ నిత్య పోరాటం
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)** పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ బీజేపీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలను దేశ విరోధులుగా చిత్రీకరించడం బీజేపీకి అలవాటుగా మారిందని, దశాబ్దాల క్రితం నెహ్రూ తీసుకున్న నిర్ణయాలను నేటి పరిస్థితులకు ఆపాదించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా చైనా సరిహద్దు వివాదాలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో మాట్లాడకుండా అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి కేంద్ర మంత్రులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే అవమానమని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీకి 'సెలెక్టివ్ అమ్నీషియా' (పాక్షిక జ్ఞాపకశక్తి) ఉందని, తమకు అనుకూలమైన విషయాలనే గుర్తు చేసుకుంటూ వాస్తవాలను ప్రజల నుంచి దాస్తున్నారని ఆరోపించారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి గొప్పలు చెప్పుకునే బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, ఆ తర్వాత ఎర్రకోటపై జరిగిన దాడిపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ దేశం కోసం, సత్యం కోసమే పోరాడుతున్నారని, ఆయన అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక బీజేపీ భయపడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

# ప్రతిభకు పట్టం!!

- సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రేవంత్ అదుర్స్
- ఆల్ రౌండ్ ప్రతిభ చాటుతున్న లింగాపూర్ మోడల్ స్కూల్
- కృషి, పట్టుదల సక్సెస్ స్టెప్స్
- ప్రిన్సిపల్ పి.సదానందం





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతి విద్యార్థికి కృషి, పట్టుదల సక్సెస్ స్టెప్స్ అని లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆ స్కూల్ విద్యార్థి కొంతం రేవంత్ సోషల్ టాలెంట్ టెస్ట్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ అద్భుత విజయంతో రేవంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు. విద్యార్థి సాధించిన ఈ ఘనత పట్ల పాఠశాల ప్రిన్సిపల్ అలాగే ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... రేవంత్ చూపిన పట్టుదల, నిరంతర కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం, విద్యార్థి క్రమశిక్షణ తోడైతే ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా రేవంత్ తన ప్రతిభను చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇంతటి ఘన విజయాన్ని నమోదు చేసిన రేవంత్‌ను తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. భవిష్యత్తులో రేవంత్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని పాఠశాల యాజమాన్యం ఆశీర్వదించింది.

# అఖిల భారత రైల్వే మెన్ ఫెడరేషన్ ( ఏఐఆర్ఎఫ్ ) ప్రదర్శన.

### ఉద్యోగులకు పింఛనర్స్ కు అమలు చేయాలి- ఎస్.కే. ఖాజా బాబా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 2:(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ( ఎస్ సి ఆర్ ఎం యు ) సికింద్రాబాద్ డివిజన్ మజ్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ బి డి సి ఆర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కే. ఖాజా బాబా ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున రైల్వే ఉద్యోగులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను వివరించారు. 8వ వ వేతన సంఘాన్ని 01-01-2026 నుండి ఉద్యోగులకు పింఛనర్స్ కు అమలు చేయాలని. సేఫ్టీ కేటగిరిలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ రిస్క్ హార్డ్ షిప్ అలవెన్స్ లు చెల్లించాలని ట్రాక్ మైంటినర్లకు రిస్క్ అలవెన్స్ పెంచాలని అన్నారుట్రాక్ మెయింటైనర్ గ్రేడ్ పేలు రూ.2400/- నుండి రూ.2800/- విలీనం చేస్తూ అందరూ ట్రాక్ మైంటైనర్లకు 4200/- గ్రేట్ పేని అమలు చేయాలనిడైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో పది శాతం పోస్టులను ఎల్ డి సి ఈ ద్వారా భర్తీ చేసి, ఎల్ డి సి ఈ కి అర్హత ఉన్న వారందరికీ అవకాశం కల్పించాలని కోరారు. పాయింట్స్ మెన్ కేటగిరి నాలుగు గ్రేడ్ పేల వేతన స్ట్రక్చర్ను మంజూరు చేయాలని .అన్ని డిపార్ట్‌మెంట్లలో టెక్నీషియన్ గ్రేడ్-- వన్ మరియు గ్రేడ్-- లెవెన్ పోస్టులను విలీనం చేయాలని తెలిపారుట్రాక్ మెయింటైనర్ / లోకో పైలట్ / ట్రైన్ మేనేజర్లు మొదలగు కేటగిరీల్లో పైన పనిచేస్తున్న మహిళ సిబ్బందికి కేటగిరి /డిపార్ట్మెంట్లలో మార్పుకై ఒకసారి ప్రతిపాదికపై అవకాశం కల్పించాలని అన్నారుఖాళీలను వెంటనే భర్తీ చేసి, పని భారాన్ని తగ్గించాలని కోరారుకరువు బత్యం 01-01-2024 నాటికి యాభై శాతం చేర్చడం వలన లోకో పైలట్లకు కిలోమీటర్ రేంజ్ అలవెన్సులు పెంచాలని అన్నారు. అన్ని కేటగిరిల కేడర్ రీస్టారింగ్ సత్వ రమే రూపుదిద్దాలి అన్నారురైల్వే గ్రేడ్ పే రూ.4600/- మరియు రూ.4800/- లను అమలు చేయాలని అన్నారుమరికొన్ని డిమాండ్లు కూడా ప్రస్తావించామని ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఎయిరఫ్ పిలుపుమేరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోభద్రాచలం బ్రాంచ్ ట్రెజరర్ శ్రీ కోలా వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ శ్రీ శంకర్,యూత్ కన్వీనర్ శ్రీ బి. పుల్లయ్య,పవన్, ఉదయ్, రామ్మోహన్ ప్రసాద్, వెంకటేష్ నాయక్, భావన తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రయోజనాలకు పాతరేసిన మతతత్వ, కార్పొరేట్ బడ్జెట్

- భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు.) జాతీయ కన్వీనర్ షేక్ షావలి.
- ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాలో బాగమే బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.
- ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ, ఫిబ్రవరి-12 న నాలుగు కార్మిక లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నివర్గాల ప్రజలకు పిలుపు.



**జవహర్ నగర్, ఫిబ్రవరి 02:(వార్తా ప్రభ)**గత 12 సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రవేశ పెట్టే బడ్జెట్, ఒక తద్దినం కార్యక్రమంగా చేపట్టడాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి తీవ్రంగా ఎండగట్టారు. ప్రజల ప్రయోజనాలకు పాతరవేసి, మతతత్వ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఆదివారం రోజు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 53,47,315 లక్షల కోట్ల రూపాయల నిర్మలా సీతారామన్ బడ్జెట్ అని ఎద్దేవ చేశారు. 2026, సోమవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో భారత ఆర్థిక రంగం గత 12 ఏళ్ళుగా అభివృద్ధి చెందుతూ, స్థిరంగా ముందుకు సాగుతున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అబద్దాల పునాదుల మీద ఆధారపడి ప్రజలను ఎల్లకాలం భ్రమలకు, మోసాలకు గురిచేయలేరనే సత్యాన్ని బీజేపీ పాలకవర్గం గుర్తించాలని అన్నారు. అబద్దాలు, అర్థ సత్యాలతో కూడిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక, అప్రజాస్వామిక బడ్జెట్ అని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో దేశ భద్రతకు గతంలో కంటే 21 శాతం అధనంగా 27 లక్షల కోట్లు రక్షణ రంగానికి పాకిస్థాన్, చైనా భూచిని చూపి కేటాయించడం వెనుక బడా కార్పొరేట్ వ్యాపార ప్రయోజనాలు దాగి ఉన్నాయని అన్నారు. శ్రీలంక, బంగ్లా, నేపాల్ లాంటి దక్షిణాసియా దేశాలలో పేరుకుపోయిన అవినీతి, నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, ఆత్మహత్యలు లాంటి వాటికి వ్యతిరేకంగా జరిగిన జనరేషన్ జెడ్ తరహా విద్యార్థి, యువత పోరాటాలు భారత్ లో సంభవించే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలలో చేపట్టే అణిచివేత చర్యలో బాగంగా రక్షణ రంగానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళిత, ఆదివాసి, ముస్లిం, క్రిష్టియన్, ఇతర మైనార్టీ వర్గాలపై రోజు రోజుకు పెరుగుతున్న మణిపూర్, హర్యానా లాంటి బ్రాహ్మణీయ మనువాద ఆధిపత్య దాడులు ఒకవేపు, ఆపరేషన్ కగార్ పేరుతో మరోవైపు మధ్య భారతదేశంలో అపారంగా ఉన్న సంపదలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించెందుకే మిలటరీ రంగానికి అధిక కేటాయింపులని స్పష్టం చేశారు. పోరాడే శక్తులను, ప్రజలను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు అధికారాన్ని ఒక సాధనంగా వాడుకొంటున్నారని గుర్తుచేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన కేంద్రంలోని పాలకులు వాస్తవాలు గుర్తెరిగి బడ్జెట్ లో అన్నివర్గాల ప్రజలకు సమానవాట కల్పించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కేటాయింపులు చేపట్టడాన్ని ప్రతి పౌరుడు ఖండించాలని పిలుపునిచ్చారు. మెజారిటీ సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలకు కంటి తుడుపు కేటాయింపులు, అత్యల్ప సంపన్న వర్గానికి మరియు ఎగువ మధ్యతరగతి వర్గానికి చెందిన రంగాలకు ఎక్కువ కేటాయింపులు చేపట్టారని ఆరోపించారు. పరోక్ష పన్నుల రూపంలో ప్రజల రక్త మాంసాల కొల్లగొట్టి, వందల వేల కోట్లను కూడగట్టిన సంపన్న, బడా కార్పొరేట్ వర్గాలకు మాత్రం నిర్మలా సీతారామన్ పన్నుల రాయితీలు కల్పించడం వెనుక బలంగా కాషాయ ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివర్ రహస్య ఎజెండాలో బాగమేనని అన్నారు. ఇది అర్థంకాని ఆర్థిక గణాంకాలు, సంఖ్యలతో ప్రజలను మాయ చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి దేశం వ్యవసాయం, పారిశ్రామిక సంక్షోభంలో కూరుకుపోయని, తద్వారా ఆదాయాలు, ఉపాధి లేక జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారి, తీవ్ర భయాందోళన మధ్య తమ పిల్లలకు విద్య,వైద్యం లాంటి అవసరాల కొరకు అప్పుల ఊభీలో కూరుక పోయారని, అధిక ధరలు, అసమానతలతో ప్రజలు తల్లడిల్లుతున్నారని అన్నారు. ప్రభుత్వ అనుచిత బడ్జెట్ వలన నేడు దేశం తీవ్ర ప్రమాదంలో ఉందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నా బిన్నమై, ఆహార భద్రత కొరవడి, అనేకమంది రక్తహీనతకు గురై వందలాది మంది బాలికలు చనిపోతున్నారని ఆవేదన చెందారు. 2026, మార్చి నాటికి నక్సల్స్ రహితంగా దేశాన్ని మారుస్తామని కంకణం కట్టుకొని, ఆదివాసులను, మావోలను అణిచి వేసినట్లుగానే, 2026-2027 సుదీర్ఘ వ్యూహం బడ్జెట్ ప్రవేశం వెనుక 2047 నాటికి దేశాన్ని సంపూర్ణంగా సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టే ఎత్తగడలలో బాగమే నిర్మలా సీతారామన్ బడ్జెట్ అని అన్నారు. రాజ్యాంగ బద్దమైన ప్రజాస్వామ్య వ్యవస్థలను, సంస్థలను ధ్వంసం చేసి, పాత నమూన పాలన పద్దతులతో దేశాన్ని మరింత అప్పుల మయంగా మార్చే ఇలాంటి బడ్జెట్ పై అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని కోరారు. ఫిబ్రవరి-12 న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలకు, కార్మక కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఎస్సీ, ఎస్టీ, బీసి, ఈబిసి వర్గాల వ్యతిరేక బడ్జెట్ ను తీవ్రంగా నిరసిస్తూ సంఘటితంగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా షేక్ షావలి కోరారు.

## మైనార్టీల మనోభావాలను మనోభావాలను దెబ్బతీస్తున్న అధికారుల వైఖరి.

### మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆగ్రహం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ):**ముస్లిం మైనార్టీలు అత్యంత పవిత్రంగా జరుపుకునే షబ్-ఎ-బరాత్ పర్వదినం రోజే శ్మశాన వాటికల శుభ్రత పనుల టెండర్ల గడువు ముగియడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.పండుగకు ముందే పూర్తవాల్సిన పనులను పండుగ రోజే ఖరారు చేయడం మైనార్టీల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రేపు మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల గడువు విధించడంపై మైనార్టీ సోదరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.టెండర్లు ఖరారైతే పండుగకు ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారని ప్రశ్నిస్తున్నారు.మాతృశ్రీ నగర్ డివిజన్,ఆదిత్య నగర్ సర్వే నెంబర్--80లోని ముస్లిం మైనార్టీ శ్మశాన వాటిక పశువుల సంచారం, చెత్తతో అపరిశుభ్రంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. 'రేపు చేస్తాం'అంటూ అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు.షబ్-ఎ-బరాత్ రోజే టెండర్ల గడువు ముగియడం అధికారుల అలసత్వాన్ని స్పష్టంగా చూపుతోందని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి విమర్శించారు. ఆదిత్య నగర్ శ్మశాన వాటికను పరిశీలించిన ఆమె,స్థానిక ఎమ్మెల్యే,అధికారుల వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రజల దృష్టి మళ్లించేందుకే వైసీపీ నేతలపై దాడులు

## -గుడివాడ వైఎస్సార్సీపీ శ్రేణుల మండిపాటు



**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేయడంలో సిఎం చంద్రబాబుదే తప్పు అన్న విషయం సీబీఐ సిట్ సాక్షిగా బట్టబయలు కావడంతో ప్రజల దృష్టిలో చులకనై, వారి దృష్టి మళ్లించేందుకు వైఎస్సార్ సీపీ నేతలపై దాడులకు తెగపడుతన్నారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. సోమవారం స్థానిక రాజేందర్ నగర్ లోని వైయస్సార్సీపి కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న వైసీపీ యువజన విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదములో జంతు అవశేషాలు కలవలేదని చెప్పడంతో ప్రపంచవ్యాప్తంగా హిందూ బంధువులు హర్షం వ్యక్తం చేస్తుంటే చూడలేని కూటమి ప్రభుత్వ నాయకులు వైసిపి నాయకుల ఇళ్లపై మారణాయుధాలతో దాడులు చేస్తూ టాపిక్ డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజీ లపై మాట్లాడినందుకు పేర్ని నాని, కల్తీ మద్యంపై మాట్లాడినందుకు జోగి రమేష్, కల్తీ లడ్డు గురించి మాట్లాడుతున్నందుకు అంబటి రాంబాబులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకుల ఇళ్లపై ఆఫీసులపై దాడులు చేస్తుంటే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి, గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ సీనియర్ నాయకులు పాలేటి చంటి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాన్ విక్టర్, కందుల నాగరాజు, అద్దేపల్లి పురుషోత్తం, ఎస్ కే బాజీ, గంట సురేష్, గుదే రవి, చుండూరు శేఖర్, కే ఎన్ ఎస్ వి ప్రసాద్, సమోసాల నాని, కరీముల్లా, అడప హర్ష, జ్యోతుల మణికంఠ, సురేఖ, రమీజా, పుల్లేటికుర్తి కృష్ణారావు, పాగోలు రాఘవులు, జోషి, కలపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసివై గుడివాడ యూత్ కన్వీనర్‌గా బోయిన బిక్షం



**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా బోయిన బిక్షంను నియమించారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయించారు. తన నియామకం పట్ల బిక్షం సంతోషం వ్యక్తం చేస్తు.. గుడివాడలో పార్టీని యువతకు చేరువ చేసి, వారి సమస్యలపై పోరాడతానని ఆయన పేర్కొన్నారు.

## బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కూచిపూడి



**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో పట్టణానికి చెందిన కూచిపూడి వాసుదేవరావుకు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్, ఆయనను ఈ పదవిలో నియమించారు. ఈ నియామకంపై వాసుదేవరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. కృష్ణా జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి, ముఖ్యంగా తీరప్రాంత ప్రజలు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తాను. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, అధినేత ఆశయ సాధనకు పనిచేస్తాను అని స్పష్టం చేశారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వరుడి జయంతి



**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** రజక సంఘ పితామహుడు ఆద్యుడు శ్రీ మడడివాలు మాచయ్య (మడలేశ్వరుడు) జయంతి సందర్భంగా గుడివాడ రజక అభ్యుదయ సంఘం అధ్యక్షులు కోడూరి ప్రభు ఆధ్వర్యంలో స్థానిక నీలమహల్ రోడ్ లోని రజక సంఘం కార్యాలయంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి గారి ఫోటో కి పూలమాలలు వేసి ఆయన గురించి స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో కోడూరి ప్రభు బిసి నాయకులు మూడెడ్ల శ్రీధర్, పున్నం మోహన్, దేవాది సతీష్, పోలుకొండ కుమార్ అమ్మ, సుజీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని వ్యక్తిత్వం సమాజానికి ఆదర్శం

### - విద్యా వికాస సేవా సమితి




**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** నైతిక సమాజం నిర్మాణంలో విద్యార్థుల్లో ధార్మిక అవగాహన పెంపొందించాలనే విశ్వహిందూ పరిషత్‌లో భాగమైన విద్యా వికాస సేవా సమితి అధ్వర్యంలో స్థానిక విద్యాలయం ఇంగ్లీషు మీడియంలో రామాయణం పై పరీక్షల పోటీలు నిర్వహించారు. సోమవారం ఈ పరీక్షలలో విజేతలు నిలిచిన విద్యార్థులకు జిల్లా కన్వీనర్ మల్లు రమేష్‌బాబు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ పాఠశాల డైరెక్టర్లు బొప్పన విజయభాస్కర్, శాంతిలు పాల్గొన్నారు.

## 5న శ్రీ లక్ష్మీ గణపతి హోమం

**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో ది 05-02-2026 గురువారం సంకష్ట హర చతుర్థి సందర్భముగా శ్రీ స్వామి వారి ఆలయ ఆవరణలో సామూహికంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజా కార్యక్రమము జరుగును. కావున ఈ హోమం పూజలో పాలుగును భక్తులు రూ 516/-లు దేవస్థానం ఆఫీస్ నందు చెల్లించి మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించు కోవలసినదిగా ఈఓ యార్లగడ్డ వాసు మరియు చైర్మన్ సాయన రాజేష్ లు కోరారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం




**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక గుడివాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు స్టాన్లీ కంటి హాస్పిటల్ ఆధ్వర్యములో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది ఈ అవకాశాన్ని కళాశాలలోని 294 మంది విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది ఈ అవకాశాన్ని ఉపయోగించు కున్నారు అనంతరం హాస్పిటల్ వారు విద్యార్థులకు అవసరమైన మందులను మరియు కళ్ళ జోడులను అందచేశారు ఈ సందర్భముగ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలను తెలియ చేసినారు.

## గుడివాడ మహిళా వాకర్స్ అధ్యక్షురాలిగా దీవెన



**గుడివాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ మరియు కెటిఆర్ కాలేజీ మహిళా వాకర్స్ వారి ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎం దీవెన, సెక్రటరీ ఎం ప్రతిమ, ట్రజరర్ గా ఎం కృష్ణ కుమారి లను ఎన్నుకోవటం జరిగింది. అలాగే కెటిఆర్ కాలేజీ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా డి. లావణ్య, సెక్రటరీ ఎం. జయసుధ, ట్రజరర్ గా ఎండి హసీనా లు ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లోయ ఈశ్వర్ వెంకటేశ్వరరావు, పాస్ట్ గవర్నర్ సనక సుబ్బారావు, జిల్లా సెక్రటరీ అర్జా ప్రసాద్, ఎలక్ట్ గవర్నర్ నారాయణ రెడ్డి, డివిఎస్ సత్యనారాయణ, లక్ష్మీ నారాయణ రెడ్డి, బ్రహ్మయ్య, ఎం వెంకటేశ్వరరావు, ఎం లక్ష్మి కుమారి దివ్య శ్రీ అది లక్ష్మి, సుహాసిని, హేమలత, కరుణ, మీరాభి కార్యవర్గ సభ్యులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## దివంగత గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్



**విస్సన్నపేట,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన గ్రామ సర్పంచ్ పి వెంకటేశ్వరరావు చిత్రపటానికి తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, తాత కుంట్ల గ్రామ టిడిపి అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్, విస్సన్నపేట పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, జిల్లా నాయకులు పి లక్ష్మయ్య, సిపిఎం నాగరాజు తదితరులు నివాళులర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా జలభిందెల మహోత్సవం..





**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్దతిరుణాళ్ళ మహోత్స వాల్లో భాగంగా రెండొవరోజు సోమవారం జలభిందెల మహోత్సవం వైభవంగా నిర్వహించిన్నారు. ముందుగాకొత్తకుండ లను మున్నేటి జలాలతో నింపి.ఆలయప్రధాన అర్చకుడు మద్రే బోయిన గోపి బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం కర్ల వంశీయులు, వడ్ల మూడి వంశీయులు, సూరం పల్లి వంశీయులు, నల్లపునేని వంశీయులు, గజ్జి వంశీయులు, జలబెందెలను నెత్తిన పెట్టుకొనే ఆచారం ఉన్నందున, డాక్టర్ కర్ల.రవి,వడ్లమూడి.శేషగిరి రావు.సూరంపల్లి..గోపి. నల్లపునేని.హనుమంత్. గజ్జి..శివ కృష్ణ ల తో మున్నేటి జలాలతో నింపిన జలభిందెలను తలపై పెట్టుకొని మేళ్ల తాళ్ళాళ్ళు మంగళ్ల వాయిద్యా లు, కోలాట దళాలతో బై నీ డోళ్ళ డప్పులు, తప్పేట్ల వాయి ద్యాల మధ్య మునేటి నుంచి కాజ్ వే పైకి వచ్చారు. ముందుగా డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు. ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనంగా జలభిందెల కార్యక్ర మాని ప్రారంభించిన్నారు.జలబిం దెలతో ఊరేగింపుగావస్తూ పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ వారు దర్శించు కున్నారు. అలాగే తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వరకు దారి పొడవున్నా మహిళా భక్తులు వారలు పోసి కొబ్బరికాయ లు కొడ్డుతు భక్తులు నీరాజనాలు పలుకుతూ మొక్కులు తీర్చు కున్నారు.చైర్మన్ చుంచు రమేష్ బాబు,ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి,ఉత్స వ కమిటీ పాలక మండలి సభ్యులు గుగులోత్ రమేష్, కల్లూరి. శ్రీ వాణి.పాకలాపాట్టి అన్న సూర్య ఆలయ ఏ ఈ ఓ. జంగం శ్రీ నివాసరరావు.ఈ ఈ. డి. రమా.. ఏ ఈ లు రాజు. అరవింద్. సూపర్ డెంట్. రాజు, ఇన్స్పెక్టర్చు శశి కుమార్, జంగం ప్రసాద్. బత్తుల కృష్ణ. నరసయ్య.. ఆలయ సిబ్బంది గ్రామ పెద్ద లుడాక్టర్ కర్ల కోటేశ్వర రావు.. నాగేశ్వర రావు..రేగండ్ల. రవి. తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ మట్టి నమూనా శిక్షణా కార్యక్రమం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో చంద్రుపట్ల గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమం లో భాగంగా మట్టి నమూనా పరీక్షలపై మండల వ్యవసాయ అధికారి షేక్.టిప్పుసుల్తాన్ రైతులకు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రకృతి వ్యవసాయ రైతులందరూ మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని ఈ పరీక్షల ద్వారా రైతుల భూమి నందు సేంద్రీయ కర్బనం, స్థూల పోషకాలు నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ పోషకాలైన జింకు, బోరాన్, మాంగనీస్, ఐరన్ అలాగే భూమి యొక్క ఉదజని సూచిక వంటివి తెలుసుకోవచ్చని దీని ఆధారంగా మనం వేయబోయే పంటకు అవసరమయ్యే పోషకాలను సేంద్రియ పద్ధతుల ద్వారా భూమిలో పెంచుకోవచ్చని, అలాగే రైతులందరూ వ్యవసాయ శాఖ ద్వారా ఇస్తున్న రైతు విశిష్ట సంఖ్య పొందాలని, రైతులందరూ రబీ సీజన్ లో తాము వేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం యూనిట్ ఇంచార్జీ జి శ్రీనివాసరావు, సి. హెచ్. రాణి(ఎఫ్.ఎమ్.టి.), డి.రవికుమార్(ఎన్.ఎఫ్.ఏ.) ఆర్.యస్.కె. సిబ్బంది జమలరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అందుకున్న డా.కొల్లూరి చిన్నా



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్) వ్యవస్థాపకులు పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) భారతదేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో 2026 సంక్రాంతి కళా సంబరాల్లో భాగంగా నిర్వహించిన అవార్డుల ప్రధానమహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశాఖపట్నం కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ప్రముఖ సినీ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దుగ్గివలస దివాకర్ ప్రతిభ క్రీడా అండ్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి అదవి రాజు దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపకులు పీ ఏ భాస్కరరావు తదితరులు భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అవార్డును సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత డా. కొల్లూరి మాట్లాడుతూ భారతదేశాన్ని 17 ఏళ్లు పాలించిన ఏకైక మహిళ ప్రధానమంత్రి డైనమిక్ లీడర్ ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి మొండి చేయి... రైతు సంఘం నాయకులు..




**కృత్తివెన్ను,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2026- 2027 కు సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయానికి సాయం లేదు. వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్ మొండి చేసి చూపిందని,కానీ కార్పొరేట్లకు సంపన్నులకు అధిక వరాలే కనబడుతుంది. ప్రధానంగా రైతాంగం కోరుకునేది పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రొఫెసర్ స్వామినాథన్ సిఫారసులు ప్రకారం పెంచి చట్టబద్ధత చేయాలని కోరుకున్నప్పటికీ, నిరాశే మిగిల్చింది , అదియును గాక మార్కెట్లో ఏర్పడే ధరల సంక్షోభాలు ఆదుకునేందుకు ధరల స్థిరీకన నిధిని ఏర్పాటు చేయకపోవడం శోచనీయమే, గతంలో 2022 సంవత్సరానికే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించినప్పటికీ ఆ విధానాలు ఇప్పటికి ..ఏమి బడ్జెట్లో కనబడటం లేదు. వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల సబ్సిడీని గత సంవత్సరం కంటే 16 వేల కోట్లు తగ్గించడం అందులో ముఖ్యంగా యూరియా కు సంబంధించి పదివేల కోట్లు తగ్గించడం , వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులకు అన్యాయం చేయటమే అవుతుంది. పిఎం కిసాన్ కు గత సంవత్సరం ఎంత కేటాయించారో ఈ సంవత్సరం కూడా అంతే కేటాయించడం విశేషం. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతాంగాన్ని ఆదుకునే ఫసల్ బీమా పథకానికి కేటాయింపు గత సంవత్సరం కంటే 47 కోట్లు తగ్గించటం విచారకరం , అలాగే కృషి యోజన పథకానికి గత సంవత్సరం కంటే 1500 కోట్లు తగ్గించటం గరహనీయం , వ్యవసాయ నికి మూల మైనటువంటి శాస్త్రవేత్తల పరిశోధనలకు పెంచడం కంటే 313 కోట్లు గత సంవత్సరం కేటాయింపు కంటే తగ్గించడం దారుణమవుతుందని ,ఈ రకంగా వ్యవసాయ రంగానికి ఉపయోగపడే అన్నిటిపై బడ్జెట్లో కోతలు, వాతలు పెట్టటం , వ్యవసాయ రంగాన్ని- రైతాంగాన్ని, కౌలు రైతుల్ని మరింత సంక్షోభంలోకి నెట్టటమే అవుతుంది .కావున వ్యవసాయ రంగానికి అన్యాయం చేసే ఈ బడ్జెట్ ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కోసూరు శివ నాగేంద్రం గౌరిశెట్టి నాగేశ్వరరావు ఖండిస్తూ , విచారణ వ్యక్తం చేస్తూ, అనుకూలమైన ప్రతిపాదనలతో బడ్జెట్లో సవరణలు చేయాలని , వ్యవసాయ రంగాన్ని కాపాడాలని.. రైతాంగాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతుసంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన రావు గారు, గౌరిశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పట్లో గాంధీని హత్య చేసిన గాడ్సే

- ఇప్పుడు గాంధీని మరోసారి హత్య చేసిన మోడీ ప్రభుత్వం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ధ్వజం



**హైదరాబాద్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం అన్యాయమని, 1948లో ఆర్.ఎస్.ఎస్. కు చెందిన నాథురామ్ గాడ్సే మహాత్మా గాంధీని భౌతికంగా హత్య చేయగా.. ప్రస్తుతం గాంధీ పేరు జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం ద్వారా బీజేపీ 2025లో మరోసారి హత్య చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. సోమవారం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఎన్. ఎస్. యు. ఐ., రాష్ట్ర ప్రొఫెషనల్ కాంగ్రెస్ సంయుక్తంగా “ విబి జి - రాం జీ “ అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్ లో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు ఉపాధి పొందుతున్నారని, కానీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గాంధీ పేరును తొలగించడంతోపాటు ఈ పథకం రూపురేఖలను కూడా మార్చివేసి రాష్ట్రాలపై భారం మోపిందని, ఇది దేశ ప్రయోజనాలను దెబ్బ తీసేదిగా ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ గ్రామాన విజయవంతంగా అమలు కావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మేలు జరుగుతుందని భావించి పేదవాళ్ళ కడుపు కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరును తొలగించిందని చిన్నారెడ్డి ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును పునరుద్ధరించాలని చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ జాతీయ సెమినార్లో అమెరికా బ్రౌన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ యామిని అయ్యర్, తమిళనాడు రాష్ట్ర మాజీ ఐఏఎస్ కన్నన్ గోపీనాథన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు నవిక హర్ష, విజయ్, ప్రొఫెషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి ఆదిత్య రెడ్డి, నిర్వాహకులు రచనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా తిరుపతమ్మ కళ్యాణం..





**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం ఆదివారం రాత్రి 9-05 నిముషాలకు పుష్యమీ నక్షత్ర యుక్త కన్య లగ్న పుష్కరాంశము నందు గోపయ్య స్వామి, సమేత తిరుపతమ్మ ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారు అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను మేళ్ళతాళాలు మంగళ వాయిద్యాల తో ఊరేగించారు, తిరుపతమ్మ వంశీకులు కొల్లా హరికృష్ణ, బావ్యశ్రీ,దంపతులు, గోపయ్య స్వామి వంశీకులు కాకాని రవిబాబు,త్రివేణి దంపతులు ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి దంపతులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు. దంపతులు,కళ్యాణ పీఠలపై కూర్చున్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య, అమ్మాజీ దంపతులు. మాజీ మంత్రి కృష్ణ జిల్లా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘు రామ్ స్వర్ణ కుమారి దంపతులు స్వామి వారికి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పీఠలపై కూర్చున్నారు.అలాగే ఉమ్మడి రాష్ట్ర మాజీ హోమ్ మంత్రి వసంత నాగేశ్వర రావు భక్తి శ్రద్ధల తో కళ్యాణ పీఠలపై కూర్చున్నారు. అనిగండ్ల పాడు అమ్మ వారి పుట్టింటి తరుపున కొల్లా శ్రీనివాసరావు అమ్మ వారికి, స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు.నందిగామ ఆర్ డి ఓ. కె. బాలకృష్ణ దంపతులు, ఏసీపీ తిలక్ దంపతులు కళ్యాణం లో పాల్గొన్నారు. చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి, ఆలయ వేదంపండితులు ఆలయ ప్రధాన అర్చకులు మద్రే బోయిన గోపి బాబు, ఆలయ పురోహితులు శివరాంబోట్ల ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించడం జరిగింది. నందిగామ ఏ సి పి. తిలక్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సి ఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. అర్జున్, జగ్గయ్యపేట ఎస్ ఐ రాజు, చిల్లకల్లు ఎస్ ఐ.సూర్య శ్రీనివాస్, వత్సవాయి. ఎస్ ఐ. ఉమా మహేశ్వర రావు, లు బందోబస్త్ నిర్వహించారు. దేవస్థానం. ఏ.ఈ. ఓ. జంగం శ్రీనివాసరావు, దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ. డి. రమా, ఏ ఇ లు రాజు, అరవింద్,లు కళ్యాణ ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు. తిరునాళ్ళ ఏర్పాట్ల ను ఆలయ సూపర్ డెంట్ రాజు, నాగేశ్వర రావు,జంగం ప్రసాద్. శశి కుమార్, బత్తుల కృష్ణ. నరసయ్య. వర్యవేక్షణ చేస్తున్నారు. డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో అమ్మ వారు స్వామి వార్ల ను దర్శించు కోనేందుకు వచ్చిన భక్తులకు వైద్య సేవలు అందిస్తూన్నారు. పంచాయతీ ఈ. ఓ. శ్యామ్ కుమార్, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఎం పి డి ఓ. జి. శ్రీను ఆధ్వర్యంలో పారీ శుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతి లక్ష్మి, మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సోసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ చైర్మన్ నూతల పాటి చెన్న కేశవరావు, మాదినేని వెంకట్రావు, విక్రమ్. శివ. గింజుపల్లి గోపీచంద్, తునికిపాటి శివా, కల్లూరి శ్రీ వాణి, గుగులోత్ రమేష్,కొత్తపల్లి సతీష్ కుమార్, నల్లపునేని. కొండ. తిరుపతి రావు,పూర్ణ చంద్రరావు, కొలిపాక బ్రాహ్మం, ఏ లూరి శ్రీనివాస్, కృష్ణ. కొలిపాక నాగేశ్వర రావు, రాము.బోవనారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతమ్మ తల్లి జలబిందెల మహోత్సవం

● పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు





**గన్నవరం/పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ తల్లి పెద్ద తిరునాళ్లలో భాగంగా సోమవారం అమ్మవారి జలబిందెల మహోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు జలబిందెలతో ఊరేగింపుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకోగా, పోలీస్ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచారం ప్రకారం ఈ జలబిందెలను పోలీస్ స్టేషన్‌లోకి తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న యార్లగడ్డ దంపతులకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం లోని పెద్దల సహకారంతో యాదవ హాస్టల్ కు ప్రయత్నం చేస్తాం

● అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ రావు యాదవ్





**విజయవాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక కానూరులో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ చేతులు మీదుగా నియామక పత్రం అందుకున్న రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తోకల రామకృష్ణ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా దుగ్గని సూర్యనారాయణ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ గ్రామాన యాదవ సంఘ నిర్మాణం చేపట్టి యాదవ జాతి ఐక్యతకు అభివృద్ధికి సంక్షేమానికి తోడ్పడతాయని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరడం,యాదవులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘ పరంగా అండగా ఉంటామని, యాదవ జాతికి అవసరమైన యాదవ భవన్ నిర్మాణం, యాదవ హాస్టల్ కొరకు ప్రభుత్వంలోని యాదవ పెద్దల ద్వారా ప్రయత్నిస్తామని తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాలలో పర్యటించి అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం బలోపేతం చేస్తామని తెలిపారు.... ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీలు పెద్దిబొయిన శ్రీనివాస్ యాదవ్, బొడ్డు పైడిరాజు యాదవ్, కోశాధికారి యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఆలా అనంత రామయ్య యాదవ్ పాల్గొన్నారు...

# ఎన్ వి కె రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శంఖుస్థాపన



**పెడన,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** కూటమి పాలనలో పెడన మండలం 600.00 లక్షల నిధులతో నడుపూరు వాడవల్లి, కోరుకొల్లు వరకు శంకుస్థాపన కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం పాల్గొన్నారు. నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉందని కాగిత అన్నారు. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు అదేవిదంగా గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నరు ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. విద్యాభివృద్దే సమాజ రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు పాఠశాలల అభివృద్ధి కేజీబీవీల్లో నాణ్యమైన వసతి-ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి జడ్పీటీసీ అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కట్టా సతీష్ కాగిత నాగేశ్వరావుగంధం గోపాలకృష్ణ సమ్మెట రాంబాబు ఊసా జ్వాలాబాబు జనసేన నాయకులు పంచకర్ల సురేష్ పూసా వెంకయ్య కార్యకర్తలు అధికారులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు..

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూచనలతో హనుమాన్ నగర్ లో హెల్త్ క్యాంప్



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే ముఖ్యంగా భావించి అందరికి బీపీ, షుగర్, బ్లడ్ టెస్టులు చేసి ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటె చికిత్స చేసి వారి ఆరోగ్యం కుదుట పడేవరకు పర్యవేక్షించమని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు టౌన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు లయన్ అట్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ జంక్షన్ హను మాన్ నగర్ లో ప్రభుత్వ అస్పత్రి సిబ్బంది బ్లడ్ క్యాంపు నిర్వహించారు.

# మిషను వాత్సల్య పథకానికి 503 ఎంపిక



**కాకినాడ,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రాయోజిత పథకం మిషను వాత్సల్య కింద స్పాన్సర్షిప్, పోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ మీటింగ్ జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాలో అనాధ పాక్షిక అనాధ హెచ్ఐవి ప్రభావిత బాల బాలికలు 503 గుర్తించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తించిన బాలబాలికలను తాత్కాలిక ప్రాతిపదికన స్పాన్సర్షిప్ పథకానిక ఎంపిక చేస్తామన్నారు. అనాధ బాల బాలికలు కుటుంబ వాతావరణంలో చక్కగా చదువుకోవడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. బాలబాలికలు అందరూ విద్యను కొనసాగించాలని తెలిపారు. లబ్దిదారులు అందరూ విధిగా పాఠశాలలో చదువు కొనసాగిస్తున్నారా లేదా చూడాలన్నారు. పాత లబ్దిదారులు ఎవరైతే డ్రాప్ అవుట్స్ ఉన్నారో వారు అందరూ చదువు కొనసాగించేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ లక్ష్మి, బాల సంక్షేమ సమితి సభ్యురాలు జె సంతోషి, ఉమా మనోవికాస కేంద్రం ప్రతినిధి ఎస్పీరెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్ వెంకట్రావు, బాలల సంరక్షణ అధికారులు కె. శ్రీనివాస్, జె. విజయ, సీడీపీవోలు పాల్గొన్నారు.

# రసాయనాలతో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది

● జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి)

గెలుపు ఓటములను నిర్ణయించదు. అది గెలుపుకి ఒక కారణం మాత్రమే అవుతుంది. మన పార్టీపై వచ్చిన నెగిటివ్ న్యూస్ మనమే వైరల్ చేయడం వల్ల దానికి బలం చేకూరుతుంది. మనం ఆ పద్ధతి మార్చుకోవాలి.

**32 మందితో క్రమశిక్షణ కమిటీ..** సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 32 మంది సభ్యులతో ఒక క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నాం. ప్రారంభంలో ఈ కమిటీకి నేనే అధ్యక్షత వహిస్తాను. కమిటీలో ఉండే ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటాం. ఈ కమిటీలో మూడో వంతు మారుస్తూ ఉంటాం. పార్టీ కమిటీల్లో మహిళకు ప్రాధాన్యమివ్వాలి. పార్లమెంటులో మహిళలకు 33 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం చేశారు. మన పార్టీలోనూ మహిళా నాయకత్వం పెరగాలి. పదవుల్లో వారికి కొంత భాగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాల”న్నారు.

**రెండు తీర్మానాలకు ఆమోదం..** వైసీపీ హయాంలో రసాయనాలతో సింథటిక్ నెయ్యి తయారు చేసి, దాన్నే తిరుమల లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసిన మహాపచారం చేసిన విషయంపై శాసన సభలో చర్చించాలని, సిట్ నివేదికలోని వాస్తవాలను తెలియచెప్పే కార్యక్రమాన్ని జనసేన పక్షాన చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ రూపుదిద్దుకొందనీ, మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమయ్యే విధంగా ఈ బడ్జెట్ ఉందని, భారత భవిష్యత్ శక్తిని ఆవిష్కరించే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ కి, దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపచేస్తూ, శక్తిమంతంగా తీర్చిదిద్దుతున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి అభినందనలు తెలియచేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ రెండు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

# డైనమిక్ నేత పి.ఎల్.పి. యాదవ్ కి మార్కాపురం ప్రముఖుల ఘన సన్మానం



**మార్కాపురం,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** శ్రీశైలంలోని అఖిల భారత శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రం కార్యవర్గ సభ్యుడు, అఖిల భారత యాదవ మహా సంఘ జాతీయ నాయకులు శ్రీ పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ను మార్కాపురం పుర ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణన్న, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషేర్ అలీబేగ్, రాష్ట్ర వై.ఎస్.ఆర్.సి.పి. డాక్టర్స్ విభాగ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ ముగ్బాల్ భాష, న్యాయవాది నాగార్జున ప్రసాద్ యాదవ్, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, టిడిపి మాజీ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి యాదవ్, శ్రీశైలం గౌడ సత్రం బాధ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, శ్రీ కాటమరాజు దేవస్థాన ప్రధాన కార్యదర్శి బుల్లి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ మరియు నాగం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగం సీతారావమ్మకు ఘననివాళులు







**చిలకలూరిపేట, ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** సీనియర్ పాత్రికేయులు, కామన్‌మాన్ వాయిస్ పత్రిక సంపాదకులు నందిగం కోటేశ్వరరావు గారి మాతృమూర్తి నందిగం సీతారావమ్మ గారు జనవరి 19వ తేదీన స్వర్గస్తులైనారు. వారి పెదకర్మ కార్యక్రమం పలనాడు జిల్లా, నాదెండ్ల మండలం, ఎండుగుంపాలెం గ్రామంలోని వారి స్వగృహమునందు సోమవారం నిర్వహించారు. కార్యక్రమమునకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ అరవిందబాబు మరియు రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు విచ్చేసి సీతారావమ్మ గారి చిత్రపటము వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో సీనియర్ పాత్రికేయులు మరియు సంపాదకులు పాల్గొని సీతారావమ్మ గారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్‌మెంట్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు పత్రికా సంపాదకులు పాల్గొన్నారు. కార్యక్రమములో పాల్గొన్న వారిలో ఎంప్యానల్‌మెంట్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగరాజు, ట్రెజరర్, వార్తాప్రభ దినపత్రిక సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతిమ తీర్పు పత్రికా సంపాదకులు వల్లూరు ప్రసాద్‌కుమార్, సెక్రటరీ మల్లెల వార్త పత్రికా సంపాదకులు ఎమ్.శ్రీనివాసరావు, కాకతీయ పత్రికా సంపాదకులు బెనర్జీనాథ్, అమరావతి అపురూప పత్రికా సంపాదకులు మారుతీరావు, సత్యాగ్రహం పత్రికా సంపాదకులు పొత్తూరి శ్రీనివాసరావు, గుడ్‌మార్నింగ్ ఆంధ్ర పత్రికా సంపాదకులు హనుమంతరావు, సిద్దిపేట మిర్రర్ పత్రికా సంపాదకులు ఏ రాజిరెడ్డి, డెల్టాదర్బార్ పత్రికా సంపాదకులు నరసింహరావు, తెలుగుతేజం పత్రికా సంపాదకులు పులివర్తి బాబురావు మరియు సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఫార్మశీ విద్యార్థుల ప్రతిభ...



**గుడ్లవల్లేరు,ఫిబ్రవరి 2 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు వి.వి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థులు తమ ప్రతిభను చాటి చెప్పారు. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు సోమవారం విలేకరులకు తెలిపారు. ఏలూరు సర్ సి.ఆర్.రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గత శుక్ర, శనివారాల్లో నిర్వహించిన క్రీడల విభాగంలో బ్యాడ్మింటన్ గరల్స్ డబుల్స్ ఫోర్త్ బీఫార్మసీ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. త్రోబాల్ విభాగంలో థర్డ్ అండ్ ఫోర్త్ బి ఫార్మసీ విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచారు. క్యారమ్స్ డబుల్స్ గరల్స్ విభాగంలో ఫోర్త్ బి ఫార్మసీ విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచారు. సాంస్కృతిక విభాగంలో, దంచరాట్స్‌లో, షార్ట్ వీడియో పోటీలో ద్వితీయ స్థానంలో, ఫ్యూషన్ డాన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారని స్పోర్ట్స్ ఇన్చార్జి డాక్టర్ టి.బాలకష్ణ, కల్చరల్ ఇన్చార్జ్ డాక్టర్ వి.రజని తెలిపారు. ఈ విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించడం గర్వకారణమని తెలిపారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188